SRI GAYATRI AYURVEDIC MULTI SPECIALITY CENTRE
GIAYS
శ్రీ గాయత్రి ఆయుర్వేదిక్ మల్టీస్పెషాలిటీ సెంటర్
D.No. 58-15-124, Santhinagar, NAD 'x' Road, Visakhapatnam-530016. Ph : 9247011553
Email: srigayatriayurvedavskp@gmail.com



APTEL RNI NO: 62061/2015

# వార్తావళి

తెలుగు దినపత్రిక

వివాహ మరియు గృహ సంబంధమైన శుభ ముహూర్తములు మరియు పుట్టిన తేది, సమయం, పుట్టిన ప్రాంతం నక్షత్రములు బట్టి జాతకములు వ్రాయబడును
బులుసు వెంకట సుబ్రహ్మణ్యం
M.A. Astrology
#135/B,Sector-3, Ukkunagaram, Vizag-32
e*mail : bulusu333@gmail.com
Ph : 70320 34001, 85001 59006

విశాఖపట్నం : శనివారం 26 సెప్టెంబర్ 2020 | ఎడిటర్ : బులుసు వెంకట సుబ్రహ్మణ్యం | VAARTAVALI TELUGU DAILY | పేజీలు : 8 | రూ. 1.00 | సంపుటి 5 | సంచిక 215

# బాలుకి బాష్పాంజలి



**చెన్నై:** అమృత కంఠం మూగబోయింది. గాన గంధర్వుడు, ప్రఖ్యాత సినీ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం మనకిక లేరు. కరోనా సోకడంతో గతకొంత కాలంగా అనారోగ్య సమస్యలకు గురైన ఆయన చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం 1.04గంటలకు తుదిశ్వాస విడిచారు. తన గానంతో కోట్లాది మంది సంగీత ప్రియుల్ని వీనుల విందు చేసిన సంగీత యోధుడి మరణం యావత్ ప్రపంచాన్ని శోకసంద్రంలో ముంచేసింది. ఆగస్టు 5న ఎస్పీబీ తనకు కరోనా సోకినట్టు ప్రకటించారు. ఆ తర్వాత చికిత్స నిమిత్తం చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చేరారు. అప్పటినుంచి అక్కడే చికిత్స పొందుతున్న బాలు ఆరోగ్యం గతంలో ఓసారి విషమించడంతో ఎక్మో, వెంటిలేటర్ సాయంతో చికిత్స కొనసాగిస్తూ వచ్చారు. అయినా ఫలితం లేకపోయింది. కొన్ని రోజుల కిందట కరోనా నెగెటివ్ రావడంతో ఎస్పీబీ కోలుకున్నారని, పూర్తి ఆరోగ్యంతో బయటకు వస్తారని అభిమానులంతా భావించారు. బాలసుబ్రహ్మణ్యం తనయుడు ఎస్పీ చరణ్ ఎప్పటికప్పుడు ఆయన ఆరోగ్యంపై సమాచారం అందిస్తూ వచ్చారు. 'నాన్న ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతోంది. ఫిజియో థెరఫీ కొనసాగుతోంది. ద్రవ పదార్థాలు తీసుకుంటున్నారు. ఆస్పత్రి నుంచి బయటపడాలనే ఆతృతతో ఉన్నారు' అంటూ కొద్ది రోజుల కింద ప్రకటించడంతో బాలు క్షేమంగా బయటకొస్తారని, మళ్లీ సంగీతంతో తమను అలరిస్తారని అందరూ సంతోషించారు. కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలవలేదు. తాజాగా మరోసారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఎస్పీబీ కన్నుమూశారు.

### ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం ప్రస్థానం
### గాన గంధర్విడు.. బహుముఖ ప్రజ్ఞాశాలి
### సుప్రసిద్ధ గాయకుడు

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం (జ. 1946 జూన్ 4)గా పిలవబడే శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు. తెలుగు, తమిళ, కన్నడ, హిందీ లాంటి భాషల్లో సుమారు 40 వేలకుపైగా పాటలు పాడాడు. అభిమానులు ఆయనను ముద్దుగా బాలు అని పిలుస్తారు. ఈయన నెల్లూరు జిల్లా లోని కోనేటమ్మపేట గ్రామంలో ఒక సాంప్రదాయ శైవ బ్రాహ్మణ కుటుంబములో జన్మించాడు. తండ్రి హరికథా కళాకారుడు కావడంతో బాలుకు చిన్నప్పటి నుంచే సంగీతం మీద ఆసక్తి ఏర్పడింది. తండ్రి కోరిక మేరకు మద్రాసులో ఇంజనీరింగ్ కోర్సులో చేరాడు. చదువుకుంటూనే వేదికల మీద పాటలు పాడుతూ పాల్గొంటూ బహుమతులు సాధించాడు. 1966 లో పద్మనాభం నిర్మించిన శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న చిత్రంతో సినీ గాయకుడిగా ఆయన ప్రస్థానం ప్రారంభమైంది. తర్వాత మరిన్ని అవకాశాలు తలుపు తట్టాయి. మొదట్లో ఎక్కువగా తెలుగు, తమిళ చిత్రాల్లో పాటలు పాడే అవకాశాలు వచ్చాయి. చాలా మంది నటులకు వారి హావభావాలకు, నటనా శైలికి అనుగుణంగా పాటలు పాడేవాడు.

ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం పద్మశ్రీ, డాక్టర్.ఎస్.పీ.బాలసుబ్రహ్మణ్యం జననం శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం 1946 జూన్ 4 (వయస్సు: 74 సంవత్సరాలు) కోనేటమ్మపేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. నివాసం చెన్నై, తమిళనాడు. ఇతర పేర్లు బాలు, గాన గంధరర్వుడు. **వృత్తి** నేపథ్య గాయకుడు, సంగీత దర్శకుడు, నిర్మాత, నటుడు క్రియాశీలక సంవత్సరాలు 1965 – ప్రస్తుతం, మతం శైవ బ్రాహ్మణ హిందూ, జీవిత భాగస్వామి సావిత్రి పిల్లలు చరణ్ అండ్ పల్లవి తల్లిదండ్రులు శ్రీపతి పండితారాధ్యుల సాంబమూర్తి (తండ్రి), శకుంతలమ్మ (తల్లి).

**ఎస్పీ బాలు మృతికి సీఎం జగన్ సంతాపం**

అమరావతి : సంగీత దిగ్గజం ఎస్పీ బాలసుబ్రమణ్యం మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. శుక్రవారం ట్విటర్ వేదికగా ముఖ్యమంత్రి స్పందిస్తూ.. " గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు ఇక లేరన్నవార్త దిగ్భ్రాంతికి గురిచేసింది. 16 భాషల్లో 40వేలకు పైగా పాటలు పాడి సంగీత ప్రియుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలుపుతున్నాన"ని పేర్కొన్నారు.

**ఆ అరుదైన ఘనత ఎస్పీ బాలుదే : విజయసాయిరెడ్డి**

ఎస్పీ బాల సుబ్రమణ్యం మృతిపై వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. " ఎస్పీ బాలసుబ్రమణ్యం కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. 16 భాషల్లో 40వేలకు పైగా పాటలు పాడిన అరుదైన ఘనత ఎస్పీ బాలుకు సొంతం. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా పాడిన పాటలు, సంపాదించిన కీర్తి ముందు తరతరాలకు నిలిచే ఉంటుంద"ని కొనియాడారు.

**బాలు లేని లోటు తీరనిది: మంత్రి బాలినేని**

కళామతల్లి ముద్దు బిడ్డ గాన గంధర్వులు ఎస్పీ బాలసుబ్రమణ్యం అకాల మృతి జీర్ణించుకోలేక పోతున్నానని, ఆయన మృతి కళా ప్రపంచానికి తీరని లోటు అని మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం మంత్రి బాలినేని మాట్లాడుతూ.. అన్ని భాషల్లో తన మధుర గానంతో కళామతల్లిని పరవసింపచేసిన మహోన్నత వ్యక్తి బాలు అని కొనియాడారు. పండిత పామరుల హృదయాలను రంజింపచేసిన స్వర చక్రవర్తి మన మధ్య నేడు లేకపోవడం అత్యంత బాధాకరం అన్నారు. బాలు గానామృతం కళాభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటుదనడంలో అతిశయోక్తి లేదన్నారు. బాలు కుటుంబసభ్యులకు మంత్రి బాలినేని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ఎస్పీ బాలు మహనీయ గాయకుడు : సజ్జల రామక్రిష్ణారెడ్డి**

'తెలుగు నాట జన్మించి తన మధుర గాత్రంతో ప్రపంచాన్ని మంత్ర ముగ్దుల్ని చేసిన మహనీయ గాయకుడు, భారతదేశ చలనచిత్ర రంగంలో కేవలం తన గాత్రంతోనే కాకుండా నటనలోనూ ఎనలేని ముద్ర వేసిన ఆ మహానుభావుడు ఎస్పీ బాలు లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిది. ఆ సంగీత మహనీయుడి ఆత్మ శాంతించాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను'

**ప్రపంచం గర్వించదగ్గ పండితా రాధ్యులు: మంత్రి ఆళ్ల నాని...**

మావూరు మణి..అని ముద్దుగా పిలవమనే గాన గంధర్వుడు... ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు,నటుడు,.ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం ఆకస్మిక మృతికి తీవ్ర విచారం.దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని... బహుముఖ ప్రజ్ఞాశాలి,భారతీయ సంగీత చరిత్రలో ఒక మైలు రాయిలా నిలిచిన మన బాలసుబ్రహ్మణ్యం ఇక లేరు అనే మాట నమ్మలేకున్నానన్నారు.

**సంగీత ప్రపంచానికి చీకటి రోజు మెగాస్టార్ చిరంజీవి**

గాన గంధర్వుడు ఎస్పీ బాలు మృతి సంగీత ప్రపంచానికి చీకటి రోజని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సోషల్ మీడియా ద్వారా బాలుకు నివాళు లర్పించారు. ఎస్పీ బాలు తనకు ఎన్నో పాటలు పాడారని, తన సక్సెస్‌లో ఆయన గాత్రానిది కూడా ప్రధాన పాత్ర అని చిరంజీవి పేర్కొన్నారు.

**ఆరాధ్య స్వరం మూగబోయింది: జూనియర్ ఎన్టీఆర్**

సినీ ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. జూనియర్ ఎన్టీఆర్ ట్విట్టర్ ద్వారా స్పందిస్తూ, ఆవేదన వ్యక్తం చేశాడు. 'తెలుగు వారి ఆరాధ్య స్వరం మూగబోయింది. భారతీయ సంగీతం తన ముద్దు బిడ్డను కోల్పోయింది. ఐదు దశాబ్దాలకు పైగా 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలకు జీవం పోసిన గాన గాంధర్వ , పద్మ భూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారు ఇక లేరు అనే వార్త తీవ్రంగా కలచివేసింది. ఈ భువిలో సంగీతం ఉన్నంత కాలం మీరు అమరులే' అని ట్వీట్ చేశారు.

**బాలసుబ్రహ్మణ్యం ఇక లేరన్న వార్త వినడానికే బాధాకరంగా ఉంది: చంద్రబాబునాయుడు**

సుప్రసిద్ధ సినీ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కన్నుమూశారన్న వార్త తెలియగానే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కోట్లాది హృదయాలు వేడుకున్నా విధి కరుణించలేదు అంటూ ఆవేదన వెలిబుచ్చారు. రేపో మాపో ఆసుపత్రి నుంచి ఆరోగ్యంగా తిరిగి వస్తారనుకున్న బాలసుబ్రహ్మణ్యం గారు ఇక లేరన్న వార్త వినడానికే బాధాకరంగా ఉంది అంటూ చంద్రబాబు ట్విట్టర్‌లో స్పందించారు.

**అత్యంత ఆత్మీయుడు ఎస్పీ బాలు: మోహన్‌బాబు**

మంచు మోహన్ బాబు ఎస్పీబీ మృతికి సంతాపాన్ని ప్రకటించారు."నాకు అత్యంత ఆత్మీయుడు, ఆప్తమిత్రుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంగారు. మేమిద్దరం కలిసి శ్రీకాళహస్తిలో కొన్నాళ్లు చదువుకున్నాం. అప్పట్నుంచే మేం మంచి ఫ్రెండ్స్. చాలా కలివిడిగా ఉండేవాళ్లం. కాలక్రమంలో ఇద్దరం సినీ రంగంలో అడుగుపెట్టాం. ఆయన గాయకుడైతే, నేను నటుడినయ్యాను. శ్రీకాళహస్తిలో మొదలైన మా స్నేహం, ఆత్మీయత చెన్నైలోనూ కొనసాగింది. శ్రీవిద్యా నికేతన్‌లో ఏ కార్యక్రమం జరిగినా బాలు రావాల్సిందే

### గానగంధర్వుడు బాలు మృతి పాటల ప్రపంచానికి తీరని లోటు.. సుజయ్ కృష్ణ రంగారావు

ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం ఇకలేరు అనే వార్త దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఆయన స్వరం ఆగిపోయిందనే మాట బాధిస్తోంది. ఎస్.పి బాలు గారు సున్నిత మనస్కులు. ఆయన గాత్రమే కాదు ఆయన వ్యక్తిత్వం కూడా ఆమోఘమైనది. బాలు గారుని అనేకసార్లు కలిసిన మహాకవి గురజాడ వారి 102వ వర్ధంతి సందర్భంగా విజయనగరంలో బాలు గారుని ప్రత్యేకంగా కలుసుకోవడం ఆయనతో మాట్లాడటం మర్చిపోలేని ఘటన. పాట రూపంలో చిరంజీవిగా నిలుస్తారు. బాలుగారుకు నివాళి అర్పిస్తూ ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

**కారణజన్ముడు బాలు**
**జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు)**

భారత దేశంలోనే కాకుండా ప్రపంచనలుమూలల కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న గాణగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కారణజన్ముడని,ఆయన మరణం సంగీత ప్రపంచానికి తీరనిలోటని,బాలు పాట ఉన్నంత వరకు ఆయన చిరంజీవే అని అన్నారు.

మూగబోయెమధుర
రాగసుస్వరఝరి!
మూగబోయె రమ్య
రాగాలదీపిక!
మూగబోయె"బాలు"
ముజ్జ గములపాట
తెలిసిమెలగుమయ్య!
తెలుగు వాడ!



– మల్లాది సోమేశ్వర శర్మ,
9603995769

**బాలు మృతిపై టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సంతాపం**

ప్రముఖ గాయకుడు శ్రీ ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల టీటీడీ ఛైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. శ్రీ బాలసుబ్రహ్మణ్యం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పరమ భక్తుడనీ, తిరుమలతో ఆయనకు ఎంతో అనుబంధం ఉందన్నారు. 16 భాషల్లో దాదాపు 40 వేల గీతాలు ఆలపించారని ఆయన చెప్పారు. గాయకుడిగా, నటుడిగా ఆయన ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు. శ్రీ బాలు మరణం భారతీయ సినీ ప్రపంచానికి, సంగీత అభిమానులకు తీరని లోటన్నారు. శ్రీ బాలు ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. శ్రీ బాలు కుటుంబ సభ్యులకు ఆయన సానుభూతి తెలిపారు.



గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రమణ్యం అకాల మరణానికి చింతిస్తూ విశాఖ తెలుగుదేశం కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, విశాఖ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ పట్టాభిరామ్, మాజీ శాసనసభ్యుడు గవిరెడ్డిరామానాయుడు,పైలా ముత్యాలనాయుడు, బూర్జలక్ష్మి, నాగోతి శివాజీ, సర్వసిద్ధి అనంతలక్ష్మి, గనగలసత్య. తమ్మినవిజయ్ కుమార్, దోన్నుమాస్టారు, సమర్థ రఘునాద్. తదితరులు

**–అర్జా రాజేష్, వార్తావళి ఫోటోగ్రాఫర్, విశాఖపట్నం**

**గాన గంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం అకాల మృతిపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలు కుంటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 'దిగ్గజ గాయకుడు ఎస్పీ బాలు అస్తమయం దేశ సంగీత రంగానికి తీరని లోటు. గొప్ప సుమధుర గాయకున్ని దేశం కోల్పోయింది' అని రాష్ట్రపతి ట్విటర్‌లో పేర్కొన్నారు. బాలుని పాటల జాబిల్లిగా అభిమానులు కీర్తిస్తారని గుర్తు చేశారు. పాటల ప్రపంచానికి బాలు సేవలకుగాను పద్మ భూషణ్, జాతీయ అవార్డులు, మరెన్నో పురస్కారాలు వరించాయని తెలిపారు.**

## గాన దిగ్గజం బాలసుబ్రహ్మణ్యంగారికి 'వార్తావళి' అక్షర నీరాజనం

ప్రేమాభిషేకంలాగా గానామృతం కురిపించిన బాలు మృతికి, స్వర సరస్వతి చిన్నబోయిందా!
వినోద ఆలాపనలతో అక్షర ఆరాధన చేసిన బాలు నిర్యాణానికి హాస్యవాణి నిస్చేష్ట అయిపోయినదా!
గంభీర నినదాల స్వరార్చన చేసిన బాలు, శ్వాసకి స్వస్తి చెప్పారని వీణాపాణి హస్తచాలనం ఒక్కక్షణం మూగబోయిందా!
అలసితి సొలసితి అంటూ తిరిగిరాని లోకాలకు తరలిపోయిన బాలు స్వర్గారోహణం మొదలైపోయిందా!
ఇప్పుడు మనకి విషాదాన్ని మిగిల్చి, ఈప్రకృతిలోని పంచ భూతాలు, ఆ నవరస గానగంధర్వుని పార్థివ దేహాత్మలను తమలో కలుపుకుని పోతాయా!!
ఏమిటిది మన మర్త్యలోకపు బాలు స్వర సుధాలహరి, సువర్లోక ప్రస్థానం చేస్తున్నదా!
ఇదేమిటిది కన్నీటిధారలు ఆగడం లేదేమీ!, ఎందుకు గుండె బిగబట్టి, దుఃఖభూతమైపోతున్నది!
ఊహ తెలిసినప్పటి నుండి వారి పాటలను వింటూ పెరిగినప్పుడు తెలియలేదుగా!
కానీ, వారు లేరు అనగానే ఈ రోజున ఆ క్షార జలధులు మన కళ్ళలో ఇంత ధారగా జారిపోతున్నా తెలియడం లేదేమీ! వారు ఇంతకాలంగా మన ఇంటింటిలో, మనోఫలకాలలో అవ్యక్త మైనా సరే, ఎంతప్రగాఢమైన అనుబంధాన్ని పెనవేసుకున్నామో ఎంత గౌరవప్రదమైన స్థానాల్లో మన మదిలో కొలువున్నారో ఇప్పుడు ఈ వేదనాపూర్వక రోదన వలన తెలుస్తున్నదేమి!
అందుకే మరి వారిక లేరన్న వార్త అంతగా అభిమానం పెంచు కున్న మన మనోవ్యాకులతని ఇంతలాగ మెలిపెడుతున్నదా ఏమి!! ఆ బహుముఖ ప్రజ్ఞాశాలి, ఎస్పీబీ గాన శకం ముగిసిందా!!
ఆచంద్రతారార్కం కాలానికి కలకాలపు స్వరస్మృతులను మిగిల్చిన ఆ మధురగాయకుడు, మాన్యులు, వదాన్యులు, అసామాన్యులు బాలు!!
అనితరసాధ్యమైన నాదనీరాజనాలెత్తిన అపర గాన సారస్వత దీక్షా దక్షులు బాలు!
అక్షరసరస్వతికే స్వరార్చన చేసిన ధన్యజీవులు బాలు!!
వృద్ధాప్యం సోకని ఏడున్నర పదుల వయసువరకు గాన క్షీర సాగర తరణంలో గడపగలిగిన పుణ్యాత్ములు బాలు!!
మనము మసలే ఈసమకాలీన ప్రపంచంలో ఆబాలవృద్ధులకు తమ హావభావాలతో చక్కటి ప్రవర్తనతో, చల్లనినవ్వుతో సమాశ్వాసించే బాలు!!
ఎంతని ఎన్నెన్ని విశేషణాలు రాసుకున్నా, వారిపైగల ఆరాధన వ్యక్తీకరణ చెయ్యలేనంత మహోన్నతులు, మేరునగధీరులు మన "బాలు"!!

**శ్రీమతి కృష్ణా సుబ్రహ్మణ్యం. బులుసు.**
**వార్తావళి యాజమాన్యం తరపున**
**ఆ పాటలమేటికి, స్వరాల వస్తాదుకి బాష్పాంజలి!!**

## తమిళ ప్రభుత్వ అధికార లాంఛనాలతో ఎస్పి బాల సుబ్రహణ్యం అంత్యక్రియలు

ఎస్పీ బాలసుబ్రమణ్యం తమిళనాడు సర్కార్ ప్రభుత్వ అధికార లాంఛనాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. చెన్నైలోని ఆయన ఫామ్‌హౌజ్‌లో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రెడ్ హిల్స్ నుంచి తిరువళ్లూరు వెళ్లే మార్గంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో దహన సంస్కారాలు చేయనున్నట్టు తెలిపారు

**అభిమానుల సందర్శనార్థం చెన్నైలో**

తమ అభిమాన గాయకుడు ఎస్పీ బాలును కడసారి దర్శించుకొనేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. చెన్నైలోని సత్యం థియేటర్‌కు సమీపంలోని తన నివాసం వద్ద పార్థీవ దేహాన్ని ఉంచుతారు. శనివారం ఉదయం ఎస్పీ బాలసుబ్రమణ్యం అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు సినీ వర్గాలు పేర్కొంటున్నాయి.

**చివరి చూపు కోసం సినీ ప్రముఖులు**

ఎస్పీ బాలసుబ్రమణ్యం ఆరోగ్య క్షీణించిందనే వార్తల నేపథ్యంలో ఇప్పటికే సినీ ప్రముఖులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు గత రాత్రి నుంచే చెన్నైకి చేరుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే చాలా మంది ప్రముఖులు చెన్నైకి చేరుకొన్నారు. అశ్రనయనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలుకుతున్నారు.

### స్వరమాంత్రికుడిని కోల్పోయాం కలెక్టర్ డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్

స్వరమాంత్రికుడు, గాన గంధర్వుడు ఎస్పి బాలసుబ్రమణ్యం మృతి సంగీత, సాహిత్య రంగాలకు తీరని లోటు. సుమారు 50 ఏళ్ల పాటు సంగీత ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన మధురమైన గొంతు శాశ్వతంగా మూగబోయింది. ఆయన మన మధ్య భౌతికంగా లేకున్నా, తన పాటల ద్వారా ప్రజల మనసులో కలకాలం నిలిచే ఉంటారు. ఆయనకు జిల్లాతో కూడా ఎంతో అనుబంధం ఉంది. ఎస్పిబి జిల్లాకు చివరి సారిగా ఘంటశాల నిర్విరామ స్వరార్చన కార్యక్రమానికి వచ్చిన సమయంలో, జిల్లాలో జరుగుతున్న హరిత ఉద్యమం, చెరువుల శుద్ధి కార్యక్రమాలను ప్రశంసించి తన సామాజిక స్పృహను చాటుకున్నారు. ఆయన మరణవార్త చాలా బాధాకరం.

**సంగీతం ఉన్నంత కాలం బాలసుబ్రహ్మణ్యం అమరులే**

బాలు గారి మరణం నన్నెంతో బాధించింది. ఎస్పీ బాలు ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి విఫలం కావడం దురదృష్టకరం. ఆయనతో ఉన్న పరిచయాన్ని మరచిపోలేకపో తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

**–చెరువు రామకోటయ్య, మాజీ అధికార ప్రతినిధి, బిజెపి**

# జాతీయం-అంతర్జాతీయం

## 'అలా అయితేనే..ట్రంప్ ఫలితాల్ని స్వీకరిస్తారు'



**వాషింగ్టన్:** ఎన్నికల్లో తాను ఓడిపోతే అధికార బదిలీ అంత ప్రశాంతంగా జరగకపోవచ్చునన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి తెరతీశాయి. దీంతో శ్వేతసౌధం ఆయన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాల్సి వచ్చింది. అన్నీ సజావుగా, పారదర్శకంగా జరిగితే ట్రంప్ ఎన్నికల ఫలితాల్ని స్వీకరిస్తారని శ్వేతసౌధం అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. ఎన్నికల ఫలితాల్ని అంగీకరించరబోమని డెమొక్రాటిక్ పార్టీ నాయకులే పదే పదే అంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఫలితాల్ని ఎలా స్వీకరించబోతున్నారని వారినే ప్రశ్నించాలని విలేకరులకు హితవు పలికారు. 'ట్రంప్ గెలిస్తే ఫలితాల్ని అంగీకరించేది లేదం'టూ పలు సందర్భాల్లో డెమొక్రాటిక్ పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యల్ని ఉటంకించారు. పోస్టల్ బ్యాలెట్‌లపై మొదటి నుంచి తనకు అభ్యంతరాలు ఉన్నాయని ట్రంప్ గురువారం మరోసారి అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఓడితే అధికార బదిలీ విషయంలో ఏమవుతుందో చూడాలని వ్యాఖ్యానించారు. ఫలితాలపై సుప్రీంకోర్టు వరకు వెళ్లవచ్చన్నారు. దీంతో ఆయన మాటలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ట్రంప్ ఓటమిని అంగీకరించరని.. శ్వేతసౌధాన్ని వీడేందుకు నిరాకరిస్తారని పలువురు అనుమానం వ్యక్తం చేశారు.

## కోట్లు దోచేస్తున్న యాప్స్ : చెక్ చెప్పిన చిన్నారి



**న్యూఢిల్లీ:** ఆడపిల్లలని చులకనగా చూడకండి..వారు ప్రపంచాన్ని సృష్టించడమే కాదు.. తమ నైపుణ్యంతో ప్రపంచాన్ని కాపాడతారు కూడా. చెక్ రిపబ్లిక్‌లోని ప్రేగ్‌లోని ఒక చిన్న అమ్మాయి నిరూపించింది ఇదే. భద్రతా పరిశోధకులే నివ్వెరపోయేలా మాలావేర్ గుర్తించి,కోట్లను దోచేసిన కేటుగాళ్లను పట్టించింది. తద్వారా టెక్ సంస్థలు నష్టపోతున్న కోట్ల రూపాయల ఆదాయాన్ని కాపాడింది. గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్‌లోని యాప్స్ భద్రతపై ఎన్ని చర్యలు తీసు కుంటున్నా స్కామర్ల ముప్పు తప్పడం లేదు. పిల్లలను లక్ష్యంగా ఈ యాప్స్ 2.4 మిలియన్లకు పైగా సార్లు డౌన్‌లోడ్ అయినట్టు పరిశోధకులు కనుగొన్నారు. వివరాల్లోకి వెళ్లితే గూగుల్ ప్లేస్టోర్, యాపిల్ యాప్ స్టోర్లలో ఏడు నకిలీ యాప్స్ ద్వారా ఇప్పటివరకు 5 లక్షల డాలర్లను (సుమారు రూ.3.7 కోట్లు) దోచేశారు. ప్రధానంగా టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా యాప్స్‌లో ఈ మోసపూరిత యాప్స్‌కు సంబంధించిన ప్రకటను ప్లే అవుతాయట. ఇవి సాధారణంగా ఎవరికీ కనిపించకుండా మాల్‌వేర్ ద్వారా లోప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తాయి. ఈ యాప్స్ ద్వారా ఒక్కో యూజర్ ద్వారా 10 డాలర్ల మధ్య ఆర్జిస్తున్నాయి. అయితే టిక్‌టాక్‌లో ఇలాంటి యాడ్స్ చూసిన ఒక పాప ఈ విషయమై ఫిర్యాదు చేసింది. పిల్లలు ఆన్‌లైన్‌లో ఎలా సేఫ్‌గా ఉండాలో తెలిపే అవాస్ట్ 'బీ సేఫ్' ఆన్‌లైన్ ప్రాజెక్టుకు దీన్ని రిపోర్ట్ చేసింది. దీంతో వారు రంగంలోకి మరింత పరిశోధించడంతో విషయం వెలుగు చూసింది. ఇవి వాల్‌పేపర్, మ్యూజిక్ లేదా ఎంటర్ టైన్ మెంట్ యాప్స్ ముసుగులో ఉంటాయని, వీటి ద్వారానే యాడ్‌వేర్ స్కామ్‌లు జరుగుతున్నట్లు సెన్సార్ టవర్‌కు సంబంధించిన పరిశోధకులు తెలిపారు. అంతేకాదు టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్రముఖ సోషల్ మీడియా యాప్స్‌లో లక్షల్లో ఫాలోవర్లు ఉన్నవారు కూడా ఈ యాప్స్‌ను ప్రమోట్ చేయడం బాధాకరమైన విషయమని పరిశోధకులు వ్యాఖ్యానించారు. 5 వేల నుంచి 33 లక్షల వరకు ఫాలోవర్లు ఉన్నవారు కూడా ఈ యాప్స్‌ను ప్రమోట్ చేస్తున్నారట. దీన్ని తమ దృష్టికి తీసుకువచ్చిన చిన్నారికి అవాస్ట్ ధన్యవాదాలు తెలిపింది. అలాగే పరిశోధకుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న గూగుల్ వెంటనే ప్లేస్టోర్ నుంచి ఈ యాప్స్‌ను తొలగించింది. దీనిపై యాపిల్ ఇంతవరకు స్పందించలేదు.

## అమెరికా..ఇక చాలు!: చైనా

### ఐరాసలో కమ్యూనిస్ట్ దేశం మండిపాటు



**న్యూయార్క్:** ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ విజృంభణపై అమెరికా చేస్తోన్న విమర్శలను చైనా మరోసారి తిప్పికొట్టింది. 'అయిందేదో అయింది. అగ్రదేశం ఆ పేరుకు తగ్గట్టు ప్రవర్తించాలి' అంటూ ఐక్యరాజ్య సమితి(ఐరాస) ఉన్నతస్థాయి సమావేశంలో చైనా రాయబారి జాంగ్ జున్ మండిపడ్డారు. ఇటీవల ఐరాస స్వరప్రతినిధి సభ 75వ వార్షిక సమావేశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ..కరోనా వైరస్ వ్యాప్తికి చైనా చర్యలే కారణమంటూ విరుచుకుడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గ్లోబల్ గవర్నెన్స్‌పై భద్రతా మండలి సమావేశంలో చైనా రాయబారి మాట్లాడుతూ..'ఇక చాలు! మీరు ఇప్పటికే ప్రపంచానికి కావాల్సినన్ని సమస్యలు తెచ్చిపెట్టారు. యూఎస్‌లో ఇప్పటికే సుమారు 70 లక్షల నిర్ధారణ కేసులు, రెండు లక్షలకు పైగా మరణాలు సంభవించాయి. ప్రపంచంలోనే అత్యాధునిక వైద్య సాంకేతికత అందుబాటులో ఉన్న దేశంలో ఎందుకు ఇన్ని కేసులు, మరణాలు? ఈ పరిస్థితికి ఎవరైనా జవాబుదారీగా ఉండాలంటే, అది యూఎస్‌లోని కొందరు రాజకీయనాయకులే. ఆ దేశం ఒకటి అర్థం చేసుకోవాలి. ఒక అగ్రదేశం.. అగ్రదేశంలాగే ప్రవర్తించాలి. యూఎస్ పూర్తిగా ఒంటరిగా ఉంది. ఇక మేల్కొనాల్సిన సమయం ఆసన్నమైంది' అంటూ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, చైనా విమర్శలపై యూఎస్ రాయబారి కెల్లీ క్రాఫ్ట్ స్పందించారు. 'ఈ రోజు చర్చించిన అంశం తీవ్ర ఆశ్చర్యాన్ని కలిగించింది. క్లిష్టమైన సమస్యలను చర్చించే ఈ అవకాశాన్ని వదిలేసి, రాజకీయ పగపై దృష్టిపెట్టడం సిగ్గుగా అనిపించింది' అంటూ చైనా తీరును తప్పుపట్టారు. చైనా నుంచి ప్రపంచ దేశాలకు వ్యాపించిన ఈ వైరస్ గురించి ఆ దేశం సరైన సమాచారం ఇవ్వలేదని విమర్శలు వ్యక్తం అయిన సంగతి తెలిసిందే. మరోవైపు, తాము వైరస్‌ను సమర్థవంతంగా కట్టడి చేశామంటూ ఆ దేశం ప్రచారం కూడా చేసుకుంటోంది. ఇదిలా ఉంటే..రెండో సారి అధ్యక్ష పీఠాన్ని చేపట్టాలనుకుంటున్న ట్రంప్‌కు ఈ మహమ్మారి పెద్ద రాజకీయ సమస్యగా మారిపోయింది. ఇవన్నీ కలిసి రెండు దేశాల మధ్య మాటల తూటాలకు కారణమవుతున్నాయి.

## నీటిలోని టాక్సిన్స్ వల్లే ఏనుగులు మృతి



**బోట్స్వానా :** నీటిలోని సైనోబాక్టీరియా ఉత్పత్తి చేసే టాక్సిన్స్ వల్ల ఈ ఏడాది దాదాపు 300 ఏనుగులు చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. వరుసగా ఏనుగులు చనిపోతుండటంపై విచరణ చేపట్టిన దర్యాప్తు సంస్థ ఈ మేరకు షాకింగ్ విషయాలను వెల్లడించింది. సాధారణంగా సైనోబాక్టీరియా అనేది నీటిలో, మట్టిలోనూ ఉండే సూక్షజీవి. వీటి వల్ల ప్రమాదం లేకపోయినా వాతావరణ మార్పుల వల్ల విషతుల్యం అయ్యాయని అధికారులు పేర్కొన్నారు. అత్యధిక ఉష్ణోగ్రత వల్ల ఈ సూక్ష్మజీవులు విషంగా మారాయని, ఈ నీళ్లు తాగడంతో ఏనుగులు చనిపోయినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మే నెల ప్రారంభం అయినప్పటినుంచి ఇప్పటిదాకా 330 ఏనుగులు చనిపోయినట్లు జాతీయ వన్యప్రాణి, ఉద్యానవనాల డిప్యూటీ డైరెక్టర్ సిరిల్ టావోలో పేర్కొన్నారు. వీటిలో అత్యధికంగా జూలై మాసంలోనే 281 ఏనుగులు చనిపోయినట్లు తెలిపారు. అయితే మిగతా వన్యప్రాణులకు సైతం ఈ పరిస్థితి ముప్పుగా మారుతుందనడానికి ఇంకా ఎలాంటి ఆధారాలు లేవని తెలిపారు. ఎందుకంటే ఈ టాక్సాన్స్ వల్ల ఇప్పటివరకు ఏనుగులు మాత్రమే చనిపోయాయి. మిగతా జంతువులన్నీ క్షేమంగానే ఉన్నాయి. కాబట్టి పరిస్థితుల్ని మరింత లోతుగా అధ్యయనం చేయాల్సి ఉందని పేర్కొన్నారు. ఏనుగల జనాభా అధికంగా ఉండే ఆఫ్రికాలో మూడింట ఒకవంతు ఏనుగులు బోట్స్వానాలో ఉంది. ఇక దక్షిణాఫ్రికాలో ఉష్ణోగ్రతలు ప్రపంచ సగటు కంటే రెండు రెట్లు ఎక్కువ. పొరుగున ఉన్న జింబాబ్వేలోని అతిపెద్ద గేమ్ పార్క్ సమీపంలో సుమారు 25 ఏనుగులు చనిపోయాయి. అయితే బొట్స్వానా ఘటనతో దీన్ని లింక్ చేయలేమని అధికారులు పేర్కొన్నారు. ఇక్కడి ఏనుగు మృతదేహాలను పరిశీంచాకే నీటిలోని టాక్సిన్ వల్ల చనిపోయినట్లు ఎలాంటి ఆధారాలు లేవు. కాకపోతే బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కారణంగానే ఇవి మృత్యువాత పడి ఉండొచ్చేమో అని విక్టోరియా ఫాల్స్ వైల్డ్‌లైఫ్ ట్రస్ట్‌లోని పశువైద్యుడు క్రిస్ ఫాగ్గిన్ అన్నారు.

## ఒక్కరోజే 15లక్షల కొవిడ్ టెస్టులు!



**దిల్లీ:** భారత్‌లో కరోనా వైరస్ ఉధృతి కొనసాగుతున్న నేపథ్యంలో భారీ సంఖ్యలో కొవిడ్ నిర్ధారణ పరీక్షలు చేపడుతున్నారు. తాజాగా నిన్న ఒక్కరోజే రికార్డుస్థాయిలో 14లక్షల 92వేల పరీక్షలు చేపట్టారు. ఒక్కరోజు వ్యవధిలో ఇన్ని టెస్టులు నిర్వహించడం ఇదే తొలిసారి. అయితే, నిన్న చేసిన పరీక్షల్లో 86,052 పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. దీంతో శుక్రవారం నాటికి దేశంలో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 58,18,570కు చేరినట్లు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. వీరిలో గడిచిన 24గంటల్లో 81వేల మంది కరోనా రోగులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. దీంతో దేశంలో కరోనా నుంచి కోలుకున్న వారిసంఖ్య 47లక్షల 56వేలకు చేరింది. మరో 9లక్షల 70వేల క్రియాశీల కేసులు ఉన్నాయి. ఇక రోజువారీ పాజిటివ్ కేసుల సంఖ్య తగ్గుతున్నప్పటికీ, కరోనా సోకి మరణిస్తున్న వారిసంఖ్య క్రమంగా పెరుగుతోంది. నిత్యం దాదాపు 1100మందికిపైగా ప్రాణాలు కోల్పోతుండడం ఆందోళన కలిగిస్తోంది. నిన్న మరో 1141 మంది కరోనా రోగులు మరణించినట్లు ప్రభుత్వం పేర్కొంది. దీంతో ఇప్పటివరకు కరోనాతో మృతిచెందిన వారిసంఖ్య 92,290కు చేరింది. అయితే, ఈ వైరస్ సోకి ప్రాణాలు కోల్పోతున్న వారిలో దాదాపు 70శాతానికిపైగా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారేనని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టంచేస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా కరోనా బాధితుల రికవరీ రేటు 81శాతం దాటగా, మరణాల రేటు 1.59శాతంగా ఉంది.

## హెచ్ 1బీ ఉద్యోగాల శిక్షణకు 150 మి.డాలర్లు




**వాషింగ్టన్:** తమ ఆర్థిక వ్యవస్థకు దోహదం చేసే కీలక రంగాల్లో నైపుణ్యాల మెరుగుదలకు భారీ మొత్తాన్ని కేటాయిస్తున్నట్టు అగ్రరాజ్యం ప్రకటించింది. మధ్య స్థాయి నుంచి ఉన్నత స్థాయి నైపుణ్యాలు అవసరమయ్యే హెచ్ 1బీ ఉద్యోగాలలో మానవవనరులకు శిక్షణ ఇచ్చేందుకు 150 మిలియన్ డాలర్లు వినియోగించనున్నట్టు అమెరికా కార్మికశాఖ వెల్లడించింది. ఈ మేరకు విడుదల చేసిన ఓ ప్రకటనలో.. ఐటీ, సైబర్ భద్రత, ఆధునిక నిర్మాణాలు, రవాణా తదితర ముఖ్య రంగాల్లో ప్రస్తుత, భవిష్యత్తులో అవసరమయ్యే మానవ వనరుల సామర్థ్యం పెంపుదలకు ఈ 'హెచ్ 1బీ వన్ వర్క్‌ఫోర్స్' నిధులు వినియోగిస్తామని ఆ దేశ కార్మికశాఖ తెలిపింది. కొవిడ్-19 ప్రభావంతో మానవ వనరుల సరఫరాకు అంతరాయం కలగటమే కాకుండా.. విద్య, ఉద్యోగ రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు సంబంధిత సంస్థలు వెనుకాడుతున్నట్లు అమెరికా ప్రభుత్వం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో అర్హులైన అభ్యర్థులకు ఆన్‌లైన్, దూరవిద్య తదితర సాంకేతిక విధానాల ద్వారా శిక్షణ అందజేస్తామని ఆ ప్రభుత్వం ప్రకటించింది. అర్హత ఉన్నవారికి వారి ప్రాంతాల్లోనే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం ద్వారా హెచ్ 1బీ ఉద్యోగాలకు అవసరమయ్యే నైపుణ్యాల శిక్షణ కల్పిస్తామని తెలిపింది. స్థానిక నిరుద్యోగులు, ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్నవారు, అప్రెంటిస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు శిక్షణలో భాగం కావచ్చని వివరించింది. దేశంలో సమగ్ర ఉద్యోగ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకే ఈ చర్యలు చేపడుతున్నట్లు ఉపాధి, శిక్షణా విభాగం వెల్లడించింది. కరోనా అపరిమిత ప్రభావం చూపుతున్న ప్రస్తుత ఉద్యోగ వాతావరణంలో.. వివిధ వర్గాలకు చెందిన ఉద్యోగులందరూ తాము 'ఒకే శ్రామిక శక్తి' అనే ఆలోచనా విధానాన్ని అవలంబించాలని అమెరికా కార్మిక శాఖ ఈ సందర్భంగా పిలుపునిచ్చింది.

## కరోనాతో కాంగ్రెస్ ఎమ్మెల్యే కన్నుమూత



**బెంగళూరు:** కరోనా వైరస్ మహమ్మారి కారణంగా కర్ణాటకలో మరో రాజకీయ నాయకుడు కన్నుమూశారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే బి నారాయన్ రావ్ కరోనాతో గురువారం తుది శ్వాస విడిచారు. బీదర్ జిల్లా బసవకల్యాణ్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయిన నారాయణ రావ్ సెప్టెంబర్ 1న కరోనా కారణంగా తలెత్తిన అనారోగ్యంతో బెంగళూరులోని ఆస్పత్రిలో చేరారు. అవయవాలు పాడైపోవడం కారణంగా పరిస్థితి విషమించడంతో మృతి చెందినట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. ఈయన మృతి పట్ల కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి సదానందగౌడ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి ఇదే రాష్ట్రానికి చెందిన లోక్‌సభ ఎంపీ, కేంద్రమంత్రి సురేశ్ అంగడి కరోనాతో కన్నుమూసిన విషయం తెలిసిందే. దీనికి కొద్ది రోజుల ముందు కర్ణాటక రాష్ట్రానికే చెందిన రాజ్యసభ ఎంపీ అశోక్‌గస్తీ కూడా మరణించడం గమనార్హం.

## కలవరపెడుతున్న మనీశ్ సిసోడియా ఆరోగ్యం!



**దిల్లీ:** దిల్లీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా ఆరోగ్యం కలవరపెడుతోంది. ఇప్పటికే ఓవైపు ఆయన కరోనా వైరస్ బారిన పడగా.. ప్రస్తుతం డెంగీ కూడా సోకినట్లు ఆయన కార్యాలయ అధికారులు తెలిపారు. ఆయన శరీరంలో రక్తకణాల సంఖ్య తగ్గిపోయినట్లు వెల్లడించారు. దీంతో ఆయనను దిల్లీలోని మాక్స్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. దిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాకు ఇటీవల కరోనా వైరస్ సోకడంతో ఇంట్లోనే ఐసోలేషన్‌లో ఉంటున్నట్లు ట్విటర్ వేదికగా వెల్లడించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం ఆయనకు శ్వాస సంబంధ ఇబ్బందులు తలెత్తడంతో లోక్‌నాయక్ జయప్రకాశ్ ఆస్పత్రికి తరలించారు.

## దిల్లీలో గరిష్ఠ స్థాయిలో సెకండ్ వేవ్:కేజ్రీవాల్

### రానున్న రోజుల్లో తగ్గుతుందని నిపుణుల అంచనా



**దిల్లీ:** దేశ రాజధానిలో కరోనా వైరస్ సెకండ్ వేవ్ గరిష్ఠ స్థాయిలో ఉందని, రానున్న రోజుల్లో ఆ తీవ్రత తగ్గుముఖం పడుతుందని నిపుణులు విశ్వసిస్తు న్నారంటూ దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు.'జులై 1 నుంచి ఆగస్టు 17 వరకు వైరస్ నియంత్రణలోనే ఉంది. తర్వాత కేసులు పెరగడం, సెప్టెంబరు 17న కొత్తగా 4,500 కరోనా కేసులు నమోదయ్యాయి. మళ్లీ ఇప్పుడు తగ్గుముఖం పడుతున్నాయి. నిపుణులు అంచనా ప్రకారం.. దిల్లీలో సెకండ్ వేవ్ గరిష్ఠ స్థాయిలో ఉంది. రానున్న రోజుల్లో ఆ తీవ్రత తగ్గుముఖం పడుతుంది. కొవిడ్ కేసులు భారీ సంఖ్యలో నమోదైనప్పుడు కేంద్రం, ఎన్‌జీఓలు, దిల్లీ వాసుల సహకారంతో వాటిని నియంత్రించగలిగాం. సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా, పరీక్షల సంఖ్యను 20 వేల నుంచి 60 వేలకు పెంచాం' అంటూ ప్రభుత్వ చర్యలను వివరించారు. అలాగే ప్రధాని నేతృత్వంలో కొవిడ్ కట్టడికి సంబంధించి వర్చువల్ సమావేశం చాలా ఫలవంతంగా జరిగిందని తెలిపారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం..దిల్లీలో 30,836 క్రియాశీల కరోనా కేసులున్నాయి. కోలుకున్న వారి సంఖ్య 2,20,866గా ఉండగా..5,087 మంది మరణించారు.

## త్వరలో రష్యా ప్రజలకు కరోనా టీకా



**మాస్కో:** కరోనా వైరస్‌ను నిరోధించే 'స్పుత్నిక్ -వీ' టీకా త్వరలో మాస్కోలో ప్రజా పంపిణీకి సిద్ధమవుతోందని రష్యా అధికార మీడియా గురువారం వెల్లడించింది. అయితే, పూర్తిస్థాయిలో భద్రత, సామర్థ్య పరీక్షలు జరపకుండానే ఈ టీకాను మార్కెట్లోకి తీసుకురావాలన్న ప్రయత్నాలపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు కూడా వచ్చాయి. స్పుత్నిక్-వీ టీకాలు ప్రజాపంపిణీ కోసం పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయని గతవారమే రష్యా ఆరోగ్య శాఖ ప్రకటించింది. త్వరలోనే దేశంలోని అన్ని ప్రాంతాలకు వాటిని పంపించనున్నామని పేర్కొంది. 'గమాలెయ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమాలజీ అండ్ మైక్రోబయాలజీ' రూపొందించిన ఈ టీకా అవసరమైన అన్ని నాణ్యత పరీక్షల్లో విజయవంతమైందని స్పష్టం చేసింది. పూర్తిస్థాయి మానవులపై పూర్తిస్థాయిలో ప్రయోగాలు ముగియకముందే, వినియోగానికి ప్రభుత్వ అనుమతి పొందిన తొలి టీకాగా స్పుత్నిక్-వీ నిలిచింది. అనుమతి పొందిన తరువాత అడ్వాన్స్‌డ్ ట్రయల్స్‌ను కొనసాగించారు.

## ఆ యుద్ధాలకు అమెరికా స్వస్తి - ట్రంప్



**వాషింగ్టన్:** అమెరికాలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అంతులేని 'విదేశీ యుద్ధాలకు' ఇక అమెరికా దూరంగా ఉంటుందని డొనాల్డ్ ట్రంప్ స్పష్టంచేశారు. విదేశీ యుద్ధాలను హాస్యాస్పదంగా అభివర్ణించిన ఆయన, 'ఎప్పటికీ ముగియని' అలాంటి యుద్ధాలకు అమెరికా దూరంగా ఉంటుందని వెల్లడించారు. అయితే, అమెరికన్లను బెదిరింపులకు పాల్పడే ఉగ్రవాదుల్ని మాత్రం అణచివేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో డొనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేవలం శాంతి ద్వారానే అమెరికా పునర్నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విదేశీ సరిహద్దులను రక్షించడం, విదేశాల్లో యుద్ధాలు, ఇతర దేశాలవృద్ధికోసం గతకొన్ని దశాబ్దాలుగా అమెరికా పెడుతున్న ఖర్చుపై ట్రంప్ విరుచుకుపడ్డారు. వీటికోసం అమెరికా రాజకీయ నాయకులు లక్షల కోట్లు ఖర్చు పెట్టారని విమర్శించారు. ఇక ఇలాంటి విదేశీ యుద్ధాలకు స్వస్తి చెప్పి, అమెరికా పునర్నిర్మాణానికి మాత్రమే కృషి చేస్తామని స్పష్టంచేశారు. దీనిలో భాగంగా ఇప్పటికే విదేశాల్లో ఉన్న తమ బలగాలను అమెరికాకు తిరిగి రప్పించడంతోపాటు అమెరికాలో పరిశ్రమలు, ఉద్యోగ కల్పన కోసం చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇలాంటి సమయంలో ఉగ్రవాదులు ఎవరైనా అమెరికాపై బెదిరింపులకు పాల్పడితే మాత్రం వారిని కచ్చితంగా అణచివేస్తామని స్పష్టంచేశారు. 'ముగింపులేని యుద్ధాలను' ప్రస్తావించిన ఆయన..అమెరికా దళాలు తిరిగి వారి ఇంటికి చేరుకుంటున్నట్లు ప్రకటించారు. ఎవ్వరికీ లేని 'సైనిక శక్తి' అమెరికా సొంతమన్న ట్రంప్, ఈ సైనిక శక్తిని మాత్రం కొనసాగిస్తామని స్పష్టంచేశారు. తమ సైన్యాన్ని బలోపేతం చేస్తూనే, శాంతికి కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.

**ప్రచారసభకు భారీ జనం..**

తాజాగా ఫ్లోరిడాలో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భారీ సంఖ్యలో ట్రంప్ మద్దతుదారులు పాల్గొన్నారు. తన సొంత ప్రాంతమైన జాక్సన్‌విల్లే ప్రచారసభకు భారీ సంఖ్యలో మద్దతుదారులు తరలిరావడంతో ట్రంప్ సంతోషం వ్యక్తంచేశారు. బైడెన్ సభకు కేవలం పదుల సంఖ్యలో మాత్రమే వస్తారని..కానీ ఇక్కడ మాత్రం 30వేలకుపైగా హాజరుకావడం గొప్ప విషయమని ట్రంప్ వెల్లడించారు. డెమొక్రటిక్ అభ్యర్థి అధికారంలోకి వస్తే, అమెరికాలో పన్నులు భారీగా పెంచుతారని అన్నారు. ఇక ఉపాధ్యక్ష పదవికి పోటీ పడుతున్న కమలా హారిస్ కూడా వెనుకంజలోనే ఉన్నట్లు ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, దాదాపు 30వేల మందికిపైగా పాల్గొన్న ఈ ప్రచారసభలో భౌతికదూరం వంటి జాగ్రత్తలు పాటించకపోవడం గమనార్హం.

## కొరియాల మధ్య కొత్త వివాదం

### తమ పౌరుడిని ఉత్తరకొరియా కాల్చిచంపేసిందని ఆరోపిస్తున్న దక్షిణ కొరియా



**సియోల్:** దక్షిణ కొరియా ఉద్యోగి ఒకరిని ఉత్తర కొరియా దళాలు కాల్చి చంపి, మృతదేహాన్ని తగలబెట్టాయి. సరిహద్దు దాటేందుకు ప్రయత్నించినందుకు ఈ పని చేసి ఉండొచ్చని దక్షిణ కొరియా పేర్కొంది. ఆ వ్యక్తిని ఇరుదేశాల మధ్య వివాదాస్పద సరిహద్దులోని జలాల్లో ఒక చిన్న తెప్పలాంటి దానిపై ప్రయాణిస్తుండగా, గుర్తించి అదుపులోకి తీసుకుని చంపేశాయని గురువారం వెల్లడించింది. దక్షిణ కొరియా రక్షణ మంత్రి వెల్లడించిన సమాచారం మేరకు.. అక్రమ చేపల వేటను నిరోధించేందుకు ఉద్దేశించిన ఒక ప్రభుత్వ నౌక నుంచి ఆ ఉద్యోగి కనిపించకుండాపోయారు. ఆ తరువాత వివాదాస్పద జలాల్లో కనిపించిన ఆ వ్యక్తి ఎవరో తెలుసుకునేందుకు మొదట నార్త్ కొరియా అధికారులు వెళ్లారు. ఆ తరువాత, కాసేపటికి నౌకాదళ సభ్యులు ఆ ప్రాంతానికి వెళ్లి ఆ వ్యక్తిని కాల్చేశాయి. అనంతరం, ఆ ఉద్యోగిని తగలపెట్టాయి. ఆ ఉద్యోగి ఉత్తర కొరియాలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని దక్షిణ కొరియా రక్షణ శాఖ ఉద్యోగి ఒకరు వెల్లడించారు. కరోనా వైరస్ వ్యాప్తిని అడ్డుకునే లక్ష్యంతో అక్రమంగా సరిహద్దులు దాటేవారిని కనిపిస్తే కాల్చివేయాలని ఉత్తర కొరియా ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. తమ దేశంలో కరోనా ఇంకా అడుగుపెట్టలేదని ఉత్తర కొరియా చెబుతోంది. నార్త్ కొరియా దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని, బాధ్యులను శిక్షించాలని ఆ దేశాన్ని డిమాండ్ చేస్తున్నామని దక్షిణ కొరియా సీనియర్ మిలటరీ అధికారి ఆన్ యంగ్ హో పేర్కొన్నారు.




# భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



**జియ్యమ్మవలస, వార్తావళి, సెప్టెంబర్ 25 :** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, సమస్యను పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని విజయనగరం నియోజకవర్గ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విజయనగరం జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం నాడు ఎమ్మెల్యే కోలగట్లను తన నివాసంలో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోలగట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ కిషోర్ కుమార్ తో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఇసుక సమస్య వల్ల కార్మికులకు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించే దిశగా చూడాలని ఎమ్మెల్యే కోలగట్ల చెప్పగా, ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ కార్మికులను సాయంత్రం ఐదు గంటలకు తన వద్దకు పంపించాలని, సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని జాయింట్ కలెక్టర్ ఎమ్మెల్యే కోలగట్ల కు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలగట్ల మాట్లాడుతూ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని కార్మికులతో అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ ఇసుక దొరక్క, మరోపక్క కరోనా నేపథ్యంలో పనులు లేక పడుతున్న కష్టాలను కార్మికులు తెలిపారని అన్నారు. ఎమ్మెల్యే కోలగట్ల ను కలిసిన వారిలో కార్మిక సంఘం నాయకులు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు టి.జీవన్, జిల్లా కార్యదర్శి ఏ జగన్ మోహన్ రావు, సిహెచ్ తమ్మయ్య, అప్పలసూరి, బొగత అశోక్, కే త్రినాధ తదితరులున్నారు.

# నాడు-నేడు పనులు త్వరగా పూర్తి చేయాలి

**జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్**



**పార్వతీపురం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** నాడు-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ (అభివృద్ధి) డాక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ పనులపై కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంఇఓలు, ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా పనుల స్థితిగతులపై మండలాల వారీగా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెసి మహేష్‌కుమార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులు నాడూ-నేడు పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎం-బుక్ నిర్వహణలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. పూర్తయిన పనులను ఫొటోలతో సహా అప్‌లోడ్ చేయాలని సూచించారు. అలాగే సిమ్మెంటు తీసుకున్నవారు, వాటి ఇన్‌వాయిలను అప్‌లోడ్ చేసినప్పుడు మాత్రమే బిల్లు చెల్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్ ఉన్నవారంతా, వినియోగించిన సిమ్మెంటు వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని సూచించారు. సాంకేతిక సమస్యలతో పనులను పెండింగ్‌లో ఉంచడం సరికాదని, శుక్రవారం సాయంత్రం లోగా వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలన్నిటినీ తక్షణమే పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ఉందని, భవిష్యత్తులో ఇవి కొనసాగకుండా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో డిఇఓ జి.నాగమణి, వివిధ ఇంజనీరింగ్ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎంఇఓలు పాల్గొన్నారు.



విజయనగరం ఆనందగజపతి కళాక్షేత్రంలో గతేడాది ఘంటసాల జయంతిసందర్భంగా హైద రాబాద్ కిన్నెరా ఆర్టియేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 24గంటల కార్యక్రమంలో బాలసు బ్రహ్మణ్యం పాల్గొన్నారు.మంచి ప్రసంగంచేసారు. పట్టణానికి చెందిన ప్రశాంతిసంగీత వాద్యసంగీత శిక్షణ కళాశాల ఎలిశెట్టి రామమోహనరావు తదితరులుపా పాల్గొన్నారు. మనో.ఓలేటి పార్వతీశం సుబ్బరాయశర్మ. జి.ఆనంద్ గాయ కులు ఆనాటి సభలో ఉన్నారు.

**- వార్తావళి, సాలూరు**

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 25:** రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్,శ్రీగాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, భారతీయ జనతా పార్టీ వైద్య విభాగము ప్రకృతి చికిత్సాలయం మహారాణి పేట నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎస్ .లక్ష్మీనారాయణ ముందుగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు .వారు మాట్లాడుతూ ఏకాత్మత మానవతావాదం రచించి. ఆ సిద్ధాంతం ద్వారా సమాజములో ప్రతివారు నడవాలని సూచించారు అని అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన పండిత్ మాస్టర్స్ డిగ్రీ చేశారని. 1951లో భారతీయ జనసంఘ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. 1967-68 వరకు భారతీయ జనసంఘ్ అధ్యక్షుడిగా వ్యవహరించారని. డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ సహచరుడిగా జనసంఘ్ అభివృద్ధికి కృషి చేశారు. 1968లో మొఘల్ సరాయి రైల్వే స్టేషన్ దగ్గర అనుమానాస్పద మృతి చెందారని, మోడీ ప్రధాని అయినాక ఆ రైల్వే స్టేషన్ కు పండిత్ పేరు పెట్టారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర బిజెపి వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్, డాక్టర్ ఎస్. శ్రీ లక్ష్మి, 29వ వార్డు బీజేపీ అభ్యర్థి పల్లా చలపతిరావు, గిరిజ, ఎస్.మహేష్, గేదెల శ్రీహరి,కనకల రాజు, మంగ, బంగారమ్మ ,చిలకమ్మా మొదలగు వారు పాల్గొన్నారు.

# బియ్యం కార్డుల పంపిణీ



**విశాఖపట్నం, దక్షిణం, వార్తావళి, సెప్టెంబర్ 25:** నేడు మన 41వ వార్డు వైకాపా కార్పొరేటరు అభ్యర్థి శ్రీమతి యాండ్రపు ఫాతిమారాణి గారు వార్డులో పర్యటించి 318 సచివాలయ మునకు చెందిన సెబాస్టియన్ కోలనీ నికోలస్ వీధులలో వార్డు పరిపాలనా కార్యదర్శి అలీ నేతృత్వంలో బియ్యం కార్డులను పంపిణీ చేసియున్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు మానస,తరుణ్,సాయి స్వర్ణ,గుంటా శ్రావణి,తేజు పాల్గొన్నారు.

# విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పోస్టులకు 28 మంది హాజరు

**జిల్లా కలెక్టర్ జె.నివాస్**

**శ్రీకాకుళం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పోస్టులకు 28 మంది అభ్యర్ధులు హాజరయినట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లాలో ఎన్.టి.ఆర్.మున్సిపల్ హైస్కూల్‌లో విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ పోస్టులకు పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 32 మంది అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోగా 28 మంది అభ్యర్ధులు హజరయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నలుగురు అభ్యర్ధులు గైర్హాజరైనారు. కోవిడ్ పేషెంట్లు ఎవ్వరూ పరీక్షకు హాజరైనవారిలో లేరని తెలిపారు. ఎనభై ఎనిమిది శాతం అభ్యర్ధులు ఈ పరీక్షకు హాజరైనట్లు చెప్పారు.

# గ్రంథాలయాల ఏర్పాటుకు యువత ముందుకు రావడం హర్షణీయం



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** గ్రామాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు యువత ముందుకు రావడం హర్షణీయమని జిల్లా గ్రంథాలయ సేవా సంఘం అధ్యక్షులు SSSSVRM రాజు, ప్రధాన కార్యదర్శి కె. దయానంద్ అన్నారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా దత్తిరాజేరు మండలం పోరలి గ్రామంలో ఎస్ఎఫ్ఐ అండ్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించబోయే గురజాడ గ్రంథాలయానికి శుక్రవారం నాడు సంఘ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ నాయకులకు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ గ్రామంలోనూ గ్రంథాలయం ఉండాలన్నదే తమ లక్ష్యమని, ఏ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటైన సంఘం తరపున పుస్తకాలు అందజేస్తున్నామని తెలిపారు. గ్రంథాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రామ్మోహన్, గ్రంథాలయం నిర్వాహకులుతో పాటు సంఘ సభ్యులు సంగూరు రంగారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




విజయనగరంలోని సిటీ బస్టాండ్‌లోగల ఆలయంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారికి అధిక ఆశ్వీయుజ మాస నవమి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు మరియు కుంకుమార్చన జరిగాయి.

**- వార్తావళి, విజయనగరం**



విజయనగరం జిల్లా ఎస్పీ మరియు ఎస్ ఈ బి అదనపు ఎస్పీ మక్కువ పోలీసులు సెప్టెంబరు 25న అక్రమంగా సారాను తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి నుండి 11 గోనె సంచిలో గల 5వేల సారా పాకెట్స్, మూడు మోటారు సైకిళ్ళ ను స్వాధీన పరచుకొన్నారు.

**- వార్తావళి, విజయనగరం**



గంట్యాడ మండలం పెద మజ్జిపాలెం గ్రామ సచివాలయం సందర్శించిన జాయింట్ కలెక్టర్ జె.వెంకటరావు, సచివాలయంలో రిజిస్టర్‌లు తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్.

**- వార్తావళి, గంట్యాడ**



కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన వ్యవసాయ బిల్లును నిరసిస్తూ ఎఐకెఎం ఎస్ ఆధ్వర్యంలో జరిగిన రైతులు ఆందోళన నకు మద్దతుగా పాల్గొన్న సిపిఐ, సిపిఎం కాంగ్రెస్ పార్టీల నేతలు.. మెడకు తాళ్లతో నిరసనలు తెలిసిన రైతులు.

**- వార్తావళి, పార్వతీపురం**

# కరోనాకు వాక్సిన్ వచ్చేంత వరకు జాగ్రత్తలు పాటించాల్సిందే

**విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి**



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** కరోనాకు వాక్సిన్ లభించేంత వరకు ప్రతీ ఒక్కరూ కరోనా నియంత్రణకు జాగ్రత్తలు పాటించాల్సిందేనని విజయనగరం జిల్లా ఎస్పీ బి. రాజకుమారి శుక్రవారం నాడు అన్నారు. కరోనా ప్రభావం తగ్గిందని కరోనా జాగ్రత్తలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదని జిల్లా ఎస్పీ అన్నారు. కరోనాకు వాక్సిన్ లేదా శాస్త్రీయ చికిత్స అందుబాటులోకి వచ్చేంత వరకు కరోనా నియంత్రణకు ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాలకు వచ్చేటప్పుడు తప్పనిసరిగా మాస్కను ధరించాలని, వ్యక్తుల మధ్య భౌతిక దూరం పాటించాలన్నారు. ఇంటిలో ఉన్నపుడు ఆవిరి పట్టడం, వేడి నీరు త్రాగడం, అయోడిన్ మిశ్రమంతో తయారు చేసిన ద్రావణం లేదా పసుపు, ఉప్పు కలిపిన నీటితో పుక్కిళ్ళించడం చేయాలన్నారు. చాలా వరకు వేడుకలకు దూరం ఉండాలని ప్రజలకు జిల్లాఎస్పీ సూచించారు. ఫ్రంట్ లైను వారియర్స్‌గా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు కూడా కరోనా నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోవల్సిందిగా పోలీసు సిబ్బందిని, అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారు. ఇకపై సిబ్బంది ఎవ్వరూ కరోనా బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని, 55 సం॥ల పైబడిన పోలీసులకు బయట ప్రాంతాల్లో నిర్వహించే విధుల నుండి మినహాయింపునివ్వాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.

# గాయకుడు బాలసుబ్రహ్మణ్యం మృతికి సంతాపం

**విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత**



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** గాన గాంధర్వుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం మృతితో పాట గొంతు మూగబోయినట్లయ్యిందని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. పాట ఉన్నంత వరకు ఆయన జనం గుండెల్లో ఉంటారని కొనియాడారు. బాలుతో ఆమెకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి జయంతి




**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** శ్రీ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వారి జయంతి సందర్భంగా విజయనగరం తూర్పు మండలం అధ్యక్షులు కొండల శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో 6 వార్డు బూత్ నెంబర్:189 లో జయంతి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి విజయనగరం జిల్లా పార్లమెంటు అధ్యక్షురాలు శ్రీమతి రెడ్డి పావని గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పావని గారు పండిత్ దీన్ దయాల్ జి భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవ చేశారని వారి యొక్క జీవిత విశేషాలు కార్యకర్తలకి వివరించారు. కార్యక్రమము జిల్లా ప్రముఖ్ బగ్గం రాజేష్ గారు ప్రతి కార్యకర్త ఈ రోజు తన ఇంటి మీద జెండా ఎగురవేయాలని చెప్పారు. మరోముఖ్య అతిథి కుసుమంచి సుబ్బారావు గారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు దీన్ దయాల్ జి జీవితం ఆదర్శప్రాయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోల గాన రమేష్, గువ్వల చరణ్ ప్రసాద్, బూర జగ్గారావు, ముని రామకృష్ణ మరియు గోల గాన రూపవతి మరియు మండల స్థాయి నాయకులు మరియు బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిజాయితీగా ప్రజలకు సేవలందించండి



**విజయనగరం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** సచివాలయ వ్యవస్థలో పనిచేసే అవకాశం లభించడం ద్వారా గ్రామీణ ప్రజలకు సేవచేసేందుకు యువతకు మంచి అవకాశం లభించిందని దీనిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు ప్రభుత్వ సేవలను, సంక్షేమ పథకాలను అందించడంలో నిజాయితీగా పనిచేసి ఈ వ్యవస్థకు మంచిపేరు తీసుకురావాలని జాయింట్ కలెక్టర్(ఆసరా, సంక్షేమం) జె.వెంకటరావు సచివాలయ సిబ్బందికి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ప్రారంభించిందని, దీనిని విజయవంతం చేయడమనేది ఇందులో పనిచేసే సిబ్బందిపైనే ఆధారపడి వుంటుందన్నారు. దేశవ్యాప్తంగా అంతా మన రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థవైపు చూస్తున్నారని, దేశానికి ఇది ఒక ఆదర్శ నమూనాగా రూపొందించేందుకు సిబ్బంది కృషిచేయాలన్నారు. జె.సి.వెంకటరావు శుక్రవారం గంట్యాడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. తన పర్యటనలో భాగంగా మండలంలోని పెదమజ్జిపాలెంలో గ్రామ సచివాలయాన్ని సందర్శించి అక్కడి సిబ్బందితో సమావేశమయ్యారు. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు గురించి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ముఖ్యమైన పథకాల సమాచారం, ముఖ్యమైన ఫోన్ నెంబర్లు సచివాలయంలో ప్రదర్శించినదీ లేనిదీ పరిశీలించారు. సచివాలయంలో ఉన్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్రామంలో నిర్మిస్తున్న సచివాలయ నూతన భవనాన్ని పరిశీలించారు. ఈ పర్యటనలో తహశీల్దార్ స్వర్ణకుమార్, ఎంపిడిఓ నిర్మలాదేవి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్యమిషన్ పరిధిలో పనిచేసేందుకు నోటిఫికేషన్

**అమరావతి, వార్తావళి, సెప్టెంబర్ 25 :** జాతీయ ఆరోగ్యమిషన్ పరిధిలో పనిచేసేందుకు గానూ వివిధ కేటగిరీల్లో నియామకాలకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వనుంది. డాక్టర్లు, పారామెడికల్, నర్సులు తదితర పోస్టులు భర్తీ చేయనున్నారు. అన్ని కేటగిరీల్లో కలిపి దాదాపు 1,900 పోస్టులున్నట్టు కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. వీటికి ఈనెల 30న నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. దరఖాస్తుకు చివరి తేదీని అక్టోబర్ 10గా నిర్ణయించారు. తుది జాబితాను వచ్చే నెల 17న విడుదల చేసి.. 19వ తేదీన నియామక పత్రాలు అందించనున్నారు. ఈ పోస్టులను ఆయా జిల్లాల్లో కలెక్టర్లే భర్తీ చేసుకునేలా వీలు కల్పించారు.

# ఎఫ్ఎక్స్‌లియో 9 స్టూడియో సరికొత్త హంగులతో ప్రారంభం

**విశాఖపట్నం, పశ్చిమం, వార్తావళి, సెప్టెంబర్ 25:** సినీ నిర్మాణ రంగంలో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌లో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించి దూసుకుపోతున్న వీ ఎఫ్ ఎక్స్ లియో 9 స్టూడియో సరికొత్త హంగులతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా కన్నయ్య పేటలో ఏర్పాటు చేసిన స్టూడియో ని స్టార్ట్ మేకర్ సత్యానంద్, సినీ నటుడు ప్రసన్న కుమార్ ప్రారంభించారు. అనంతరం వారు మీడియాలో మాట్లాడారు నగరంలో 7 ఏళ్లుగా సినీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ లో కీలకపాత్ర పోషించిన వీ ఎఫ్ ఎక్స్ స్టూడియో ఆధునిక టెక్నాలజీ తో ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.రాజధాని గా అభివృద్ధి చెందుతున్న విశాఖలో సినీ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఇటువంటి స్టూడియో సునీల్ చరణ్ నిర్మించడం స్వాగతించదగిన విషయం అన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని సినీ సంబంధిత పరిశ్రమలు విశాఖ వేదికగా ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు.స్టూడియో అధినేత సునీల్ చరణ్ మాట్లాడుతూ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కి సంబందించిన అడ్వాన్స్ టెక్నాలజీ ని తాము అందుబాటులోకి తెచ్చామన్నారు.ఇప్పటికే అనేక చిత్రాలకు తమ సంస్థ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ అందించిందని వెల్లడించారు ఇటీవల శుక్రా, ఘంటసాల బయోపిక్, నువంటే పిచ్చి చిత్రాలు తమ వద్ద పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకున్నాయని తెలిపారు. కార్యక్రమం సినీ నిర్మాత పీరికట్ల రాము, సినీ నటి జయవాణి,స్టూడియో టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంపాదకీయం




## ప్రతిష్టంభన

కరోనా వైరస్ మహమ్మారి కారణంగా తీసుకున్న ముందుజాగ్రత్త చర్యల వల్ల ఈసారి పార్లమెంటు సమావేశాలు భిన్నంగా కనబడ్డాయి. కానీ రాజ్యసభలో ఆది, సోమవారాల్లో దృశ్యాలు మాత్రం పాత సభల్నే గుర్తుకుతెచ్చాయి. రైతుల మేలుకోసమంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు సాగు బిల్లులపై రాజ్యసభలో ఆదివారం వాగ్యుద్ధం చోటుచేసుకుంది. బిల్లుల్ని అడ్డుకోవడానికి విపక్షాలు ప్రయత్నించడం, ఆ క్రమంలో సభాధ్యక్ష స్థానంలో వున్న డిప్యూటీ చైర్మన్ హరివంశ్‌పైకి పుస్తకాలు విసరడం, ఆయన దగ్గరున్న మైక్ లాక్కోవడానికి ప్రయత్నించడం, బిల్లుల ప్రతుల్ని చించివేయడం వంటి ఘటనలు అందరినీ దిగ్భ్రాంతిపరిచాయి. పావుగంటకుపైగా రాజ్యసభ రణరంగాన్ని తలపిం చింది. ఈ గందరగోళంలోనే వ్యవసాయ బిల్లులు మూడింటిపైనా కేంద్రం మూజువాణి ఓటు కోరడం, సవరణలు తిరస్కరించినట్టు.. బిల్లుల్ని ఆమోదించినట్టు హరివంశ్ ప్రకటించడం అయిపోయింది. ఈ ఉదంతాల పర్యవసానంగా 8 మంది సభ్యుల్ని ఈ సమావేశాలు ముగిసేవరకూ సస్పెండ్ చేశారు. మార్షల్స్ అడ్డుకోకపోతే హరివంశ్‌పై దాడి కూడా చేసేవారేమోనని రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు అనడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. సస్పెండైనవారు క్షమాపణలు చెబితే అను మతిస్తామని కేంద్రం... సస్పెన్షన్‌ని రద్దు చేయడంతోపాటు మరికొన్ని డిమాండ్లు నెరవేర్చేవరకూ పార్లమెంటును బహిష్కరిస్తామని విపక్షం చెప్పడంతో ఇప్పుడు ప్రతిష్టంభన ఏర్పడింది. బిల్లు అంశాలపైనా, వాటి వెనకున్న ఉద్దేశాలపైనా, ఆ బిల్లుల్ని ప్రవేశపెట్టడంలో నిబంధనలు పాటించలేదన్న అంశంపైనా అభ్యంతరాలు చెప్పి...దేశ ప్రజలకు తమ గళాన్ని వినిపించాల్సిన విపక్ష సభ్యుల్లో కొందరు అనవసర ఆవేశాలకు పోయి బాహాబాహీకి దిగడం సరికాదు. మూడు సాగు బిల్లులపైనా విపక్షాలకు మాత్రమే కాదు... కొన్ని రైతు సంఘాలకు, సాగు రంగ నిపుణులకు కూడా అభ్యంతరాలున్నాయి. రైతు సంఘాల వాదనలేమిటో, పంజాబ్, హరియాణాల్లో ఉద్యమిస్తున్న రైతుల మనోగతమేమిటో రాజ్యసభలో ప్రభావవంతంగా వినిపించడానికి విపక్షం సరిగా ప్రయత్నిం చలేదు. ఈ బిల్లుల్లో కొన్ని లోపాలున్నాయని సంఘ్ పరివార్ సంస్థల్లో ఒకటైన భారతీయ కిసాన్ సంఘ్(బీకేఎస్) కూడా అంటున్నది. ముఖ్యంగా కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) విషయంలో రాజీపడబోమన్న హామీ ఇవ్వాలంటోంది. అలాగే సాగు ఉత్పత్తిని రైతు వద్ద నుంచి కొన్న వెంటనే ఆ మొత్తాన్ని చెల్లించేలా చూడాలంటోంది. ఆ విషయంలో ప్రభుత్వం లేదా బ్యాంకు గ్యారెంటీగా వుండాలని కోరుతోంది. రైతు ఉద్యమ నాయకుల సందేహాలు వేరే వున్నాయి. ఇవి చట్టాలుగా మారి అమల్లోకొచ్చాక అసలు ఎంఎస్‌పీ వుంటుందా అనే ఆందోళన రైతుల్లో వుంది. అలాగే ఇప్పుడున్న కమిషన్ ఏజెంట్ల వ్యవస్థ పోయి కార్పొరేట్ వ్యాపార సంస్థ గుత్తాధిపత్యం వస్తే తాము తట్టుకో గలమా అని సాధారణ రైతులు సందేహపడుతున్నారు. ఇందుకు కారణాలున్నాయి. వ్యవసాయ రంగ సంస్కరణలపై నియమించిన శాంతకుమార్ కమిటీ ఇచ్చిన నివేదికలో అనేక అంశాలు రైతులకు గుబులు పుట్టించేవే. భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ) ధాన్య సేకరణకు స్వస్తిచెప్పాలని, ఆ పని రాష్ట్రాలు చేసుకోవాలని ఆ కమిటీ సూచించింది. సేకరణ చేయలేని పేద రాష్ట్రాలకు మాత్రమే ఇకపై ఎఫ్‌సీఐ తోడ్పాటు వుండాలని ప్రతిపాదించింది. ధాన్య సేకరణలో, నిల్వలో ప్రైవేటు సంస్థల పాత్ర వుండాలనికూడా అది సూచించింది. కేంద్రం ప్రకటించే ఎంఎస్‌పీపై రాష్ట్రాలు బోనస్ ఇవ్వ కూడదని తెలిపింది. ఈ నివేదికలోని సిఫార్సుల అమలుకే ఇప్పుడు మూడు సాగు బిల్లులు తెచ్చా రన్నది విపక్షాల విమర్శ. వీటికి ప్రభుత్వం వైపునుంచి సమాధానం రాబట్టే దిశగా అడుగులేయడానికి బదులు రాజ్యసభలో విపక్షాలు ఆగ్రహావేశాలకు పోయాయి. బిల్లులపై వోటింగ్‌కు సిద్ధపడకుండా, మూజువాణి ఓటుతో వాటిని ఆమోదింపజేసుకునేందుకు ప్రభుత్వం ఆత్రుత ప్రదర్శించిందన్న విపక్షాల ఆరోపణ నిజమే కావొచ్చు... కానీ ఆ విషయంలో ప్రభుత్వ వైఖరిని బహిర్గతం చేసేందుకు తగిన వ్యూహం విపక్షాల దగ్గర లేకుండాపోయింది. బిల్లుల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడంలో, తగిన చాకచక్యాన్ని ప్రదర్శించడంలో విఫ లమైన కాంగ్రెస్ బిల్లును సమర్థించే ఇతర పార్టీలపై ఉక్రోషాన్ని ప్రదర్శించింది. వాస్తవానికి ఆ పార్టీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలోనే ఈ మాదిరి సాగు రంగ సంస్కరణలకు బీజాలు పడ్డాయి. 2014 సాధారణ ఎన్నికలకు ముందు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం సాగు ఉత్ప త్తుల మార్కెటింగ్ కమిటీ(ఏపీఎంసీ)ల పరిధి నుంచి పండ్లు, కూరగాయలను తప్పిస్తున్నట్టు ప్రకటించింది. ఆ రెండింటినీ రైతులు ఎక్కడైనా అమ్ముకోవచ్చని తెలిపింది. కాంట్రాక్టు వ్యవసాయం ప్రతిపాదన కూడా ఆ ప్రభుత్వానిదే.


# సెప్టెంబర్ 26 తెలుగు రచయిత చిలకమర్తి జయంతి

**1820 : బెంగాలీ కవి, విద్యావేత్త, తత్త్వవేత్త, పారిశ్రామిక వేత్త, రచయిత, అనువాదకుడు మరియు సమాజ సేవకుడు ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ జననం (మ1891).**
**1867 : తెలుగు రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం జననం (మ.1946).**
**1886 : భారతదేశంలో బ్రిటిషు ఐ.సి.ఎస్. అధికారి, స్వాతంత్ర్యానికి పూర్వపు బీహారు రాష్ట్ర గవర్నరు థామస్ జార్జ్ రూథర్‌ఫర్డ్ జననం (మ.1957).**
**1895 : భారత యోగీశ్వరుడు మరియు మహావతార్ బాబాజీ కి శిష్యుడు లాహిరి మహాశయులు మరణం (జ.1828).**
**1907 : స్వాతంత్ర్య సమరయోధుడు, చరిత్రకారుడు మరియు చలనచిత్ర దర్శకుడు ఆమంచర్ల గోపాలరావు జననం (మ.1969).**
**1943 : దక్షిణాఫ్రికా మరియు ఆస్ట్రేలియా తరఫున ఆడిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఇయాన్ చాపెల్ జననం.**
**1960 : వెస్టిండీస్ కు చెందిన మాజీ క్రికెట్ క్రీడాకారుడు మరియు క్రికెట్ శిక్షకుడు గస్ లోగీ జననం**



చిలకమర్తి లక్ష్మీనరసింహం (సెప్టెంబరు 26, 1867 – జూన్ 17, 1946) కవి, రచయిత, నాటక కర్త, పాత్రికేయుడు, సంఘ సంస్కరణవాది, విద్యావేత్త. 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభ కాలంలో తెలుగు సాహిత్యం అభివృద్ధికి, తెలుగు నాట ఆధునిక భావాల వికాసానికి పట్టుకొమ్మలైన వారిలో చిలకమర్తి ఒకడు. మహాకవి, కళాప్రపూర్ణ ఈయన బిరుదులు. ఇరవైరెండేళ్ళ వయస్సప్పుడు ఆయన రచించిన గయోపాఖ్యానం అనే నాటకం ప్రతులు లక్షకి పైబడి అమ్ముడుపోవటమనేది తెలుగు సాహిత్య చరిత్రలో అరుదైన విషయం. లక్ష్మీనరసింహం 1867 సెప్టెంబర్ 26 న పశ్చిమ గోదావరి జిల్లా, పెరవలి మండలములోని ఖండవల్లి గ్రామములో ఒక బ్రాహ్మణ కుటుంబములో వెంకయ్య, రత్నమ్మ దంపతులకు జన్మించాడు. ఆయన ప్రాథమిక విద్య వీరవాసరం, నరసాపురం పట్టణాలలో సాగింది. 1889లో రాజమండ్రి హైస్కూలులో పట్టం చేత పట్టుకొన్నాడు. 1889 లో రాజమండ్రి ఆర్య పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా చేరాడు. తరువాత ఇన్నీసు పేట స్కూలులోనూ, మునిసిపల్ హై స్కూలులోనూ విద్యాబోధన సాగించాడు. తరువాత ఒక సంవత్సరం సరస్వతి పత్రిక సంపాదకునిగా పనిచేశాడు. ఆపై ఉద్యోగం విరమించి 1899లో హిందూ లోయర్ సెకండరీ స్కూల్ స్థాపించి 9 సంవత్సరాలు నడిపాడు. తరువాత ఈ పాఠశాల వీరేశలింగం ఉన్నత పాఠశాల గా మార్చబడింది. 30వ ఏటనుండి రేచీకటి వ్యాధికి గురైనా ఆయన శ్రమించి తన కంటిచూపుకున్న అవరోధాన్ని అతిక్రమించి రచనలు కొనసాగించాడు. ఆయన రచనలు 10 సంపుటాలుగా ప్రచురింపబడ్డాయి. 1943లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనను కళాప్రపూర్ణ పురస్కారంతో సత్కరించింది. 1946, జూన్ 17 న లక్ష్మీనరసింహం మరణించారు.


# ధృవ సంకల్ప బలం!



'నీ విద్యుక్త ధర్మాన్ని నిర్వహించడానికి నీకు పూర్తి అధికారం ఉన్నది. కానీ, కర్మఫలాన్ని ఆశించడంలో కాదు. నీ కర్మఫలాలకు నీవే కారణమని ఎన్నడూ భావించకు. అలాగే, నీ విధిని నిర్వహించకపోవడంలోనూ ఆసక్తి చూపకు' (భగవద్గీత: 2.47). 'కర్మణ్యే వాధికారస్తే..' అంటూ శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన 'భగవద్గీతా' సందేశాన్ని ప్రతీ మనిషి తన జీవితంలో అనుసరిస్తే అసలు అపజయాలే ఉండవు. మనిషి తాను ఎంచుకునే కార్యరంగంలో కర్మలు చేయడానికి పూర్తి అధికారాన్ని కలిగి ఉంటాడు. కానీ, ఆ కర్మఫలాన్ని ఆశించే విషయంలో మాత్రం అతనికి అధికారం లేదు. కర్మఫలాలకు, ఒకవేళ కార్యం విజయవంతమైనా, కాకపోయినా దానికి తానే కారణమని భావించకూడదు. అలాగే, విఫలం కాగానే 'ఆ కార్యం మానేసే' పద్ధతి కూడా తగదు. దీన్ని చక్కగా అర్థం చేసుకోవడానికి ధ్రువుని కథ ఒక చక్కని ఉదాహరణ. ఉత్తానపాద తనయుడైన ధ్రువుడు ఐదేండ్ల ప్రాయంలో ఉన్నప్పుడు తండ్రి ఒడిలో కూర్చునే ప్రయత్నం చేశాడు. ఆయన ఒడిలో అప్పటికే తన సవతి సోదరుడు కూర్చుని ఉన్నాడు. అయినా, ధ్రువుడు తండ్రి ఒడిలో కూర్చోవడానికి ప్రయత్నించాడు. కానీ, సవతి తల్లి అతనిని వారించింది. అతడు దానికి 'అనర్హుడని' చెప్పింది. కోపంతో, దుఃఖంతో ధ్రువుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఆ క్షణంలో అతనికి తన తండ్రి కంటే, తాత కంటే, ముత్తాత కంటే పై స్థానంలో కూర్చోవాలనే సంకల్పం కలిగింది. ధ్రువుని ముత్తాత బ్రహ్మదేవుడు. 'జగత్తును సృష్టించిన అతనికంటే పైస్థానంలో కూర్చుంటానని' అతడు సంకల్పించాడు. తల్లి ఆదేశం మేరకు, గురువు నారదుని దీవెనతో అతడు అడవిలో తపస్సు మొదలుపెట్టాడు. మనిషి విజయం సాధించాలంటే మొట్టమొదట లక్ష్యం కావాలి. ఆ తర్వాత తపస్సు (సాధన) చేయాలి. మొదటి నెలలో మూడు రోజులకు ఒకసారి పండ్లు, పచ్చికాయలు తింటూ తపస్సు చేశాడు. భగవద్దర్శనం కాలేదు. రెండవ నెలలో ఆరు రోజులకు ఒకసారి ఎండుటాకులు, గడ్డి తింటూ తపస్సు చేశాడు. లాభం లేదు. మూడవ నెలలో తొమ్మిది రోజులకు ఒకసారి కేవలం నీళ్లు తాగుతూ తపస్సు చేశాడు. అయినా, ఫలం దొరకలేదు. 4వ నెలలో 12 రోజులకు ఒకసారి కేవలం గాలి పీలుస్తూ తపస్సు చేసినా, ఫలితం లేకపోయింది. 5వ నెలలో గాలిని బిగించి, ఒంటికాలిపై నిలబడి తపస్సు చేశాడు. దాంతో లోకమే తలకిందులైంది. అప్పుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు ప్రత్యక్షమై అతని కోర్కె తీర్చాడు. అలా, తనదైన లోకాన్ని, నక్షత్ర స్థానాన్ని పొందడంతో 'ధ్రువలోకం' (ధ్రువ నక్షత్రం) ఏర్పడింది. అన్ని ప్రయత్నాల తర్వాత అతనికి కార్యఫలం అందింది. బ్రహ్మలోకమైనా నశిస్తుందేమో కానీ, ధ్రువలోకం మాత్రం శాశ్వతంగా ఉంటుంది. ధ్రువుడు కర్మలో తన అధికారాన్ని పూర్తిగా వాడుకున్నాడు. కృషిని తీవ్రతరం చేస్తూ పోయాడు. క్రమ క్రమంగా తపో తీవ్రతను పెంచాడు. చిట్టచివరకు తారా స్థాయిని చేరగానే 'భగవద్దర్శనం' కలిగింది. వాంఛిత కోరిక నెరవేరింది. అందుకే, ధ్రువుడిని కార్యదీక్షకు ప్రతీకగా చెప్తాం. మనం చేపట్టిన కార్యం సఫలం కాకపోతే కార్యసాధనను తీవ్రతరం చేయాలి. అంతేకానీ, 'ఫలితం దక్కడం లేదే' అని నిరాశ చెందకూడదు. 'సమయం వచ్చినప్పుడు, ఫలితం ఎప్పుడు దక్కాలో అప్పుడే' దక్కుతుంది. కార్యసాధనను మాత్రం విడిచి పెట్టకూడదు. 'కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే శ్రీకృష్ణ భగవానుని సందేశాన్ని గుర్తు చేసుకుంటూ, 'నాకు కార్యం చేయడంలో పూర్తి అధికారం ఉంది. దానిని భగవంతుడే ఇచ్చాడు' అని పదేపదే గుర్తుచేసుకొంటూనే ముందుకువెళ్లాలి.

# దశరథునికి కనిపించిన దృశ్యం

(నిన్నటి తరువాయి)



బాణాన్ని తొలగించక తప్పదనుకుంటూ, అతని గుండెల్లోంచి బాణాన్ని తొలగించాను. మరుక్షణంలో మరణించాడతను. పెద్దపెద్ద కళ్ళతో నన్నే చూస్తూ ప్రాణాలు విడిచాడేమో! ఆ కళ్ళవైపు చూసేందుకే భయపడ్డాను. మహాపాపానికి ఒడిగట్టాననుకుని, తలకొట్టుకుని బాధపడ్డాను. ఆఖరికి ధైర్యం కూడగట్టుకున్నాను. నీటి కడవ తీసుకుని, కుటీరానికి చేరుకున్నాను. దాహార్తిలో విలవిల్లాడిపోతున్న ఆ అంధులకు నీటి కడవ అందించాను. వారు నీరు తాగలేదు సరికదా, 'ఎవరు నువ్వు?' అంటూ ఆందోళన చెందారు. నా అడుగుల శబ్దాన్ని బట్టి నేను పరాయినని గ్రహించారు. నా పేరు దశరథుడు అన్నాను. చేతులు జోడించి, నమస్కరించాను. జరిగిందంతా చెప్పాను. తప్పు చేశాను మునీంద్రా! జరిగిందానికి ఎంతో బాధపడుతున్నానన్నాను. కరుణిస్తారో, శపిస్తారో మీ ఇష్టం అన్నాను. వారి కాళ్ళు పట్టుకున్నాను. 'తప్పు అని ఒప్పుకున్నావు. అజ్ఞానంతో చేశానని అల్లాడుతున్నావు. పశ్చాత్తాపంతో పరితపిస్తున్నావు కాబట్టి బతికిపోయావు. అదే నిజం దాచి, అహంకరించి ఉంటే నీ రఘువంశమే అంతరించేది' అన్నారు. 'అయినా నిన్ను నిందించి ప్రయోజనం లేదు, పద! మరణించిన మా కుమారుడు ఎక్కడ ఉన్నాడో, అక్కడకి మమ్మల్ని తీసుకువెళ్ళు, పద.' అని ఒక్క ఉదుటన లేచి పడిపోబోతుంటే వారిని పట్టుకుని, నదీతీరానికి తోడుకుని వచ్చాను. మరణించిన కుమారుణ్ణి ఒడిలోనికి తీసుకుని ఆ తల్లిదండ్రులు దుఃఖించడాన్ని నేను ఏనాటికీ మరచిపోలేను కౌసల్యా, మరచిపోలేను. కొడుకు శరీరాన్ని నిమురుతూ వారు కంటికీ మంటికీ ఏకధారగా ఏడ్చారు. ఆ శోకానికి శిలలు కూడా కరిగిపోతాయనిపించింది. అగ్ని సంస్కారానికి ఏర్పాట్లు చేయమన్నారు. చేశాను. ధర్మోదకాలు విడిచారు ఆ దంపతులు. అప్పుడు, ఆ క్షణాన తెలిసింది మునికుమారుని పేరు. అతని పేరు శ్రావణకుమారుడు. దేవేంద్రుడు విమానంతో వచ్చాడక్కడికి. దివ్యశరీరంతో శ్రావణకుమారుడు వెళ్ళి, అతని పక్కన కూర్చున్నాడు. చేతులు జోడించి, తల్లిదండ్రులకు నమస్కరించాడు. 'పూజ్యులారా! మీకు నేను చేసిన సేవల కారణంగా నాకు పుణ్యలోకాలు ప్రాప్తించాయి. నేను వెళ్ళిపోతున్నాను. నాకోసం మీరు దుఃఖించకండి, అనుమతి ప్రసాదించండి. త్వరలో మీరూ నన్ను చేరుకోగలరు.' అన్నాడు. దేవేంద్రునిసహా విమానంలో వెళ్ళిపోయాడు. కొడుకు వెళ్ళిపోయాడని తెలుసుకున్న ఆ ముసలి తల్లిదండ్రులు 'దశరథా' అని నన్ను కేకేశారు. పలికాను. 'మా కుమారుణ్ణి చంపి, మమ్మల్ని అనాథల్ని చేశావు. ఈ అనాథలు బతికి లాభం లేదు. చితి పేర్చు, మేము కూడా స్వర్గస్థులవుతాం.' అన్నారు. వద్దు మహానుభావులారా! మీ ఆలనా పాలనా నేను చూసుకుంటాను, నాకు ఆ అవకాశాన్ని కలిగించండన్నాను. వినలేదు వారు. చితి పేర్చమని పట్టుబట్టారు. తప్పలేదు. చితి పేర్చాను. దాని మీదకు ఒకరి చేయి ఒకరు పట్టుకుని వెళుతూ నన్ను ఏమని శపించారో తెలుసా దేవీ?" "ఏమని శపించారు స్వామీ?" "కావాలని మా కుమారుణ్ణి నువ్వు చంపలేదు. కాకపోతే నీ పరంగా మా కుమారుడు మరణించాడు. ఇందుకు ఫలితం నువ్వు అనుభవించక తప్పదు. నీ ఆఖరిదశలో నువ్వు కూడా మాలాగే దారుణమైన పుత్రశోకంతో మరణిస్తావు అన్నారు. దగ్ధమైపోయారు." అన్నాడు దశరథుడు. దుఃఖించ సాగాడు. "ఎంతటివారికైనా శాపఫలం తప్పదు మహారాజా! తప్పదు, ఊరుకోండి." అన్నది కౌసల్య. రెండు జాములు దాటింది అప్పటికి. అంతటా నిశ్శబ్దంగా ఉంది. మందిరంలో దీపం కొడిగడుతున్నట్టుగా ఉంది. వెలుతురు వెలవెలబోతోంది. "దేవీ దేవీ" కౌసల్య కోసం తడుముకో సాగాడు దశరథుడు. "ఇక్కడే ఉన్నాను స్వామీ" "నాకేదీ కనిపించడం లేదు దేవీ! ఏదీ వినిపించడం లేదు. ఎక్కడున్నావు దేవీ, ఎక్కడున్నావు?" "ఇక్కడే ఉన్నాను స్వామీ, మీ ఎదురుగానే ఉన్నాను." దశరథుని చేతులు పట్టుకుంది కౌసల్య. "ఎందుకూ పనికిరాని కొడుకుని కూడా ఏ తండ్రీ వదులుకోడు. అలాంటిది మహాజ్ఞాని నా రాముణ్ణి నేను వదులుకున్నాను. అడిగిందే తడవుగా అడ వులకు వెళ్ళిపోయాడు రాముడు.


(మిగతా రేపటి సంచికలో)

# దోమలకు వీటి వాసన అంటే అసలు గిట్టదు!



ఏ సీజన్‌లో అయినా కొన్ని ఏరియాల్లో దోమల బెడద మాత్రం తగ్గదు. ఇంటి చుట్టుపక్కల డ్రైనేజీ, మురికి కాలువలు, గుంటలు ఇలా ఏవి ఉన్నా అక్కడ ఈగలు, దోమల సహారం ఎక్కువగా ఉంటుంది. వీటి ద్వారానే జ్వరాలు, డెంగ్యూ, చికెన్ గునియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. అయితే దోమలను ఇంటి ఆరణలోకి రాకుండా చేయడానికి మార్కెట్లో చాలానే ఉన్నాయి. అయితే డబ్బు పెట్టి దోమలను తరిమేకంటే సహజ పద్ధతుల ద్వారా తరిమికొట్టవచ్చు. కొంతమంది పొగ పెడుతుంటారు. ఈ పొగ దెబ్బకి కూడా దోమలు రావు. వంటింట్లో దొరికే ఇంగ్రిడియంట్స్‌తో ఇలా చేస్తే దోమలు ఇంట్లోకి కాదు కదా.. చుట్టు పక్కల కూడా ఉండవు. మరి ఎలా చేయాలో తెలుసుకోండి. వెల్లుల్లి : ఈ వాసన అంటే దోమలకు అసలు పడదు. అందుకే వెల్లుల్లి రెబ్బలు కనుక తింటే దోమలు మీ వద్దకు రాకుండా ఉంటాయి. తులసి : ఈ చెట్లు భారతీయుల ప్రతిఒక్కరి ఇంట్లో తప్పనిసరిగా ఉంటుంది. ఈ చెట్లు ఎక్కడైనా సులువుగా పెరుగుతుది. దీని ఆకుల నుంచి సేకరించిన నూనె దోమలను తరిమికొట్టడానికి ఎంతో సహాయపడుతుంది.

# పిల్లలు పక్కెందుకు తడుపుతారు?



నిద్రలో పక్క తడిపే పిల్లల్ని చులకన చేసి మాట్లాడుతుంటారు చాలామంది. తల్లిదండ్రులు కూడా చిరాకు పడుతుంటారు. కొందరు పిల్లలు పెద్దయ్యాక కూడా పక్క తడుపుతుంటారు. దీంతో కన్నవాళ్లు 'పక్కలో మూత్రం పోశావంటే చూడు'.. అంటూ బెదిరిస్తుంటారు. ఎంత చెప్పినా వినడం లేదని కోప్పడుతుంటారు. క్రమశిక్షణ పేరుతో వేధిస్తుంటారు. కానీ ఇలాంటి ప్రయత్నాలేవీ పిల్లల మీద పనిచేయవు. ఎందుకంటే, ఇది ఆ పిల్లలు కావాలని చేస్తున్న పనేమీ కాదు. సాధారణంగా శిశువులకు మూత్రాన్ని నిలుపుకోవడం తెలియక పక్కలోనే పోసేస్తుంటారు. వయసు పెరుగుతున్న కొద్దీ బ్లాడర్‌ని నియంత్రించే నాడులు పరిణతి చెందుతూ వస్తాయి. కాబట్టి, పట్టి ఉంచగలుగుతారు. దాదాపు ఏడేండ్ల వయసుకల్లా పక్క తడపడం మానేస్తారు. కొందరిలో ఆ తర్వాత కూడా కొనసాగడానికి కారణాలు అనేకం. రాత్రంతా మూత్రం ఆపుకోలేకపోవడం, బ్లాడర్ నిండినా మెలకువ రాకపోవడం, రాత్రిపూట ఎక్కువ మూత్రం తయారుకావడం, పగటి సమయంలో మూత్రవిసర్జనకు వెళ్లకపోవడం కారణాలు కావచ్చు. కొన్నిసార్లు మూత్రనాళ ఇన్‌ఫెక్షన్, మలబద్ధకం, ఊబకాయం, నిద్రలో శ్వాసకు అడ్డంకులేర్పడటం, మధుమేహం, మూత్రకోశం, నాడీవ్యవస్థల్లో లోపాలూ ఉండవచ్చు. అందువల్ల ఏడేండ్ల తర్వాత కూడా పక్క తడుపుతుంటే దాని వెనుక కారణమేంటో గుర్తించి, చికిత్స చేయించాలేగానీ పిల్లలను నిందించకూడదు.

భయముగలిగియున్న వానితోడ వ్యాపారములనుచేయవలయు! ముఖ్యముగను బాధ్యత కలిగి యున్నవానితోడ పనులను చక్కబెట్టుమెపుడు చక్కగుండు!




– మల్లాది సోమేశ్వర శర్మ, 9603995769

ఒక గొంతు మూగపోయింది. ఒక గళం ఆగిపోయింది.
ఒక యుగం కాల గర్భంలో కలిసిపోయింది.
ఒక సుస్వరాగాల తార దివికి ఎగసిపోయింది.
అతని మాట మరి వినబడదు.
అతని పాటలు లేక హృదయం స్పందించదు.
అతని స్ఫురద్రూపం మరి దర్శించలేము.
అతని చమత్కారాలు మరి వినిపించవు.
ఆ గళం... సుమధుర గీతాల గంగాళం...
బహుభాషా గేయాల సమ్మేళం... అరలక్ష పాటల భాండాగారం
సుమధుర సురాసారం... ఆ స్వరం...సుస్వరం...
విప్లవ గీతికల భాస్వరం... విశ్వనాధుని నాదస్వరం...
ప్రేమికుల జంటస్వరం... తెలుగు వాడి ఇంటి స్వరం...
ఆ స్వరపేటిక... గంధర్వ గాన వాటిక...
తెలుగు సినిమా పాటకు పీఠిక... హృదయ రంజన వీచిక...
మహాస్రష్టల అభినందన మాలిక...
ఆ గొంతు...నటరాజ శతసహస్ర రవితేజం
అదే నటరాజ పాద సుమరజం
వర్ధమాన గాయకుల కాంతిపుంజం...
శంకరా నాద శరీరా పరాఅంటూ కుంభవృష్టి
కురిపించినసంగీత పరమేష్టి... మాస్ గీతాలకు పుష్టి...
నిర్మాతలకు కుంభవృష్టి...
ఓ కరోనా... అలాంటి కంఠముననే వేసావు తిష్ట...
నీకెంత అప్రతిష్ట... నికృష్టా...ఇది నీ పైత్యానికి
కాదా పరాకాష్ట
అఖరుకి మా మధురగాయకుని మానుండి దూరం చేసావు
కదే జేష్ట... అభినవ తారవో... నా అభిమాన తారవో...
జననం ధర్మమని మరణం ఖర్మమని
తెలిసినా జనన మరణ చక్రమాగదు.
మరణం తథ్యమనీ... ఏజీవికి తప్పదనీ...
తెలిసినా...మృత్యువు రాక మానదు...
మీరు భౌతికముగా మానుండి
దూరమైనా
మీరు పాడిన పాటలతో
భూదిగంతాలున్నంత వరకు
సజీవులే...!




– నగేష్‌వర్మ, విశాఖపట్నం





# దీపిక చిత్రం తిరిగి సెట్స్‌పైకి

'కపూర్ అండ్ సన్స్'తో భారీ విజయం అందుకున్న షకున్ బత్రా దర్శకత్వంలో ఓ చిత్రం ఈ ఏడాది మార్చిలో మొదలైంది. ఇందులో దీపికా పదుకొణె, అనన్యాపాండే, సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ మొదలైన కొన్ని రోజులకే కొవిడ్ ప్రభావంతో సినిమా చిత్రీకరణ తాత్కాలికంగా ఆగి పోయింది. తాజాగా కేంద్రం చిత్రీకరణలకు అనుమతులు ఇవ్వడంతో తమ సినిమాను వచ్చే నెల్లో తిరిగి సెట్స్ మీదకు తీసుకెళ్లేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది చిత్రబృందం. ఈ చిత్రంలోని కొంత భాగాన్ని శ్రీలంకలో తెరకెక్కించాలనుకున్నారు. కానీ విదేశాలకు వెళ్లి షూటింగ్ చేయడానికి మరింత సమయం పట్టేలా ఉంది. ఈ నేపథ్యంలో వచ్చేనెల్లోనే గోవాలో 25 రోజుల పాటు షూటింగ్ చేయనున్నారని సమాచారం.





# సోలో బ్రతుకే సో బెటర్' సాంగ్ వచ్చేసింది!

ఎప్పటికప్పుడు విభిన్న కథలను ఎంచుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతున్న యువ కథానాయకుడు సాయి ధరమ్ తేజ్. ఒకప్పుడు 'పిల్లా నువ్వులేని జీవితం' అంటూ ప్రేక్షకులను పలకరించిన ఈ యువ హీరో.. ఇప్పుడు 'సోలో బ్రతుకే సో బెటర్' అంటున్నాడు. సుబ్బు దర్శకత్వంలో సాయి తేజ్ నటిస్తున్న ఈ చిత్రంలో నభా నటేష్ కథానాయిక. ఇందులోని "హే ఇది నేనేనా.. హే ఇది నిజమేనా" అంటూ సాగే గీతాన్ని చిత్ర బృందం బుధవారం అభిమానులతో పంచుకుంది. తమన్ స్వరాలు సమకూర్చిన ఈ పాటను సిధ్ శ్రీరామ్ ఆలపించారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'సోలో బ్రతుకే ..' తర్వాత మిస్టరీ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సాయి తేజ్ తెలిపారు. ఇందుకు సబంధించిన పోస్టర్‌ను సైతం ఇటీవల విడుదల చేశారు. ఈ చిత్రానికి సుకుమార్ స్క్రీన్‌ప్లే అందించడం విశేషం. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్‌వీసీసీ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాలోని నటీనటులు, ఇతర సాంకేతిక బృందం, టైటిల్ ఇతర వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సాయి ధరమ్ తేజ్ వరుస అపజయాల తర్వాత గతేడాది 'చిత్రలహరి', 'ప్రతి రోజూ పండగే'చిత్రాలతో మంచి విజయాలను అందుకున్నారు.

# నితిన్ 'అందాధున్'లో శ్రియ కీలక పాత్ర!?

టాలీవుడ్ యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజిబిజీగా గడుపుతున్నాడు. 'భీష్మ' చిత్రం నితిన్ కెరియర్‌లో కాస్తో కూస్తో బలాన్నిచ్చిందని చెప్పుకోవచ్చు. త్వరలోనే 'రంగ్ దే' మూవీతో అభిమానుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తవ్వడంతో తన నెక్ట్స్ మూవీ బాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన 'అందాధున్' చిత్రాన్ని తెలుగులో రీమేక్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాడు. ఈ చిత్రానికి మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నాడు.'అందాధున్' ఒరిజినల్ మూవీలో సీనియర్ నటీమణి టబు నటించి మెప్పించింది. ఈ సినిమాకు ఆమె పాత్రే కీలకం. అయితే ఆమె పాత్రలో ఎవర్ని తీసుకోవాలి..? టబునే తీసుకుంటే ఒరిజినాలిటి బాగుంటుంది కదా..? అని ఆలోచించినప్పటికీ వర్కవుట్ కాలేదట. ఆ సీనియర్ భామ ఏకంగా కోటి రూపాయిలు డిమాండ్ చేసిందట. వామ్మో.. కోటి రూపాయిలివ్వాలా అని వద్దనుకున్నారట. ఆ తర్వాత గోవా బ్యూటీ ఇలియానాను అడగ్గా మారుమాట చెప్పకుండా తాను ఇలాంటి పాత్ర చేయలేనని తేల్చి చెప్పేసిందట. ఇక ఫైనల్‌గా శ్రియ, ప్రియమణి, మమతామోహన్ దాస్ ఇలా ఇంకొందర్ని సంప్రదించారట.ఫైనల్‌గా ఈ కీలక పాత్రలో నటించడానికి శ్రియను సంప్రదించగా 'నేను రెడీ' అని గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. సో ఇన్నాళ్లుగా వెతికిన.. వెయిట్ చేసినప్పటికీ సరైన నటీమణే దొరికిందని చిత్రబృందం ఫీలవుతోందట.

# బిగ్ బాస్ బేబి బికినీ బీచ్ సెలబ్రేషన్స్




తెలుగమ్మాయి తేజస్వి మదివాడ గట్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా సినీపరిశ్రమలో నిలదొక్కుకునేందుకు తనని తాను ట్యూన్ చేసుకునే విధానం సాటి వారిలో స్ఫూర్తి నింపుతోంది. తెలుగులో అడపాదడపా మల్టీస్టారర్ సినిమాల్లో నటిస్తూనే సోలో నాయికగా మంచి అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే ఉంది.బిగ్ బాస్ తెలుగు తనకు అంతో ఇంతో క్రేజ్ ను తెచ్చింది. అటుపై బుల్లితెర షోల్లోనూ తేజస్వి మెరుపులు మెరిపించింది. ప్రస్తుతం టాలీవుడ్ లో ఆశించిన ఆఫర్లు అయితే లేవు. అయినా ప్రయత్నం మాత్రం విడవలేదు. 2017లో బాబు బాగా బిజీ.. బాలకృష్ణుడు చిత్రాల్లో నటించింది. మన ముగ్గురి లవ్ స్టోరి అనే వెబ్ సిరీస్ లోనూ నటించింది. టాలీవుడ్ లో కాస్టింగ్ కౌచ్ నేపథ్యంలో రూపొందుతున్న కమిట్ మెంట్ అనే వివాదాస్పద సినిమాలోనూ తేజస్వి నటిస్తోంది.ఈ సినిమాకి సంబంధించి వేడెక్కించే పోస్టర్లు ఇప్పటికే అంతర్జాలంలోకి రిలీజై వైరల్ అయ్యాయి. సినీపరిశ్రమలో అమ్మాయిలు అవకాశాల కోసం వెతికే క్రమంలో ఎదురయ్యే వేధింపుల ఫర్వంపై సినిమా ఇది. ఇంతకుముందు రిలీజ్ చేసిన లుక్ ని బట్టి ఎంత బోల్డ్ గా ఉండబోతోందో అర్థమవుతోంది. అదంతా సరే కానీ.. తేజస్వి ఇటీవల ఇన్ స్టా మాధ్యమంలో ఎంత స్పీడ్ గా ఉంటోందో చూస్తున్నదే.తాజాగా బీచ్ లో సరిగంగ స్నానాలాడుతున్న ఫోటోని తేజస్వి షేర్ చేసింది. చారల బికినీలో తెలుగమ్మాయి దుమారమే రేపుతోంది. గాల్లోకి లేచిన నీటి బిందువులు తేజస్వి ముఖంపైకి దూసుకొస్తుంటే తేజస్వి చిద్విలాసం మైమరిపిస్తోంది. మొత్తానికి సముద్ర తీరాన తడిపొడి తపనల తమకం ఫలించే రోజొచ్చిందనే చెప్పాలి. మునుముందు వెబ్ సిరీస్ లతో ఈ అమ్మడు హీట్ పెంచేసే అవకాశం కనిపిస్తోంది. ఇక పైనా ఇన్ స్టాలో వరుసగా బికినీ ట్రీట్ కి కొదవేమీ ఉండదనడంలో ఎలాంటి సందేహం లేదు.



# విలాసాల భవంతిలో భూమి విరహా గీతం

మొన్నటికి మొన్న గణపతి బప్ప మోరియో!! అంటూ భూమి పెడ్నేకర్ సంబరాలు ఆన్ లైన్ లో వైరల్ అయ్యాయి. కుటుంబ సమేతంగా విఘ్నవినాయకుని పూజించింది ఈ బ్యూటీ. ఇంట్లో గణపతి విగ్రహాలను తయారుచేసే పర్యావరణ అనుకూల పద్ధతులను ఎన్నుకోవాలని భూమి గత వారం ప్రజలను కోరింది. "ఇది నాకు చాలా ఇష్టమైన పండుగ. నా కుటుంబంలో సంవత్సరాలుగా గణపతి ఉత్సవం జరుపుకుంటున్నాము అని తెలిపింది. మన దేశాన్ని రక్షించడానికి విప్లవాత్మక ఆలోచనలు అయిన పర్యావరణ అనుకూలమైన ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడానికి ప్రజలు ప్రేరేపితులవ్వాలని కోరింది.అయితే ఇంతలోనే ఇదిగో ఇలా సోషల్ మీడియాల్లో చెలరేగిపోయింది. ఎప్పటికప్పుడు నిత్య నూతనంగా తనని తాను ఆవిష్కరించుకునే ఈ బ్యూటీ నెవ్వర్ బిఫోర్ లుక్ తో చెలరేగిపోయింది. భూమి టూమచ్ హాట్ అంటూ ఈ ఫోటోలకు అంతర్జాలంలో కామెంట్లు పడిపోతున్నాయ్.ఖరీదైన విలాసాల భవంతిలో సరాగాలు ప్రదర్శిస్తున్న ఈ హాట్ గాళ్ ని యూత్ అంత తేలిగ్గా మర్చిపోవడం కష్టమే. వైట్ అండ్ పింక్ మిక్స్ డ్ కలర్ శారీలో అలా పవిట జారవేసినట్టుగా ఏమిటో ఈ కవ్వింత? భూమి దెబ్బకు కుర్రకారు షేక్ అయిపోతున్నారు. కాస్మో పాలిటన్ కవర్ పేజీపై ఇదివరకూ చెలరేగిపోయిన అమ్మడు ఇప్పుడు ఈ కొత్త లుక్ లో అదరగొడుతోంది. శుభ్ మంగల్ జాదా సావధాన్ లో ప్రత్యేక అప్పియరెన్స్ ఇచ్చిన భూమి భూత్ -1 ది హాంటెడ్ షిప్ చిత్రం లో నటిస్తోంది. డాలీ కిట్టీ ఔర్ వో ఛమకటే సితారే సినిమాలోనూ ఈ అమ్మడు నటిస్తోంది.



# స్టార్ హీరోయిన్ పాత సినిమాకు ఓటీటీతో మోక్షం



ఓటీటీ రాకతో చిన్న సినిమాలకు మరియు మంచి కంటెంట్ మేకర్స్ కు లాభదాయకంగా మారింది. ఇక పాత సినిమాలకు ఏవో కారణాల వల్ల విడుదల కాకుండా ఉన్న సినిమాలకు సెన్సార్ రాని సినిమాలకు ఇప్పుడు క్లియరెన్స్ వస్తుంది. ఈ లాక్ డౌన్ టైంలో ఎన్నో పాత సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేశాయి. ఇప్పుడు మరికొన్ని సినిమాలు కూడా రాబోతున్నాయి. తమిళంలో రూపొందిన త్రిష మూవీ 'సతురంగ వేట్టై 2' సినిమా ఇప్పుడు విడుదలకు రెడీ అవుతోంది.అరవింద్ స్వామి కీలక పాత్రలో నటించిన ఈ సినిమా ఆర్థిక సమస్యల కారణంగానో లేదా మరే కారణంగానో విడుదలకు నోచుకోవడం లేదు. ఈ సినిమాను అరవింద్ స్వామి విడుదల కాకుండా అడ్డుకుంటున్నాడు అంటూ కూడా ఆమధ్య తమిళ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇక సినిమా ఎప్పటికి ల్యాబ్ కే పరిమితం అవ్వాల్సిందే అనుకున్నారు. కాని ఓటీటీలో ఈ సినిమాను విడుదల చేసేందుకు నిర్మాతలు రెడీ అవుతున్నారట. ఇప్పటికే ఓటీటీ కి అమ్మేయడం కూడా జరిగి పోయిందట.అమెజాన్ ప్రైమ్ వీడియోలో వచ్చే నెలలో ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నారట. సినిమా ప్రమోషన్ కు అరవింద్ స్వామి హాజరు అవ్వక పోవచ్చు అంటున్నారు. అయితే త్రిష అభిమానులు మాత్రం ఈ సినిమాకు భారీ పబ్లిసిటీ కల్పించేందుకు రెడీ అవుతున్నారు. అరవింద్ స్వామి ఈ సినిమాలో నటించినప్పటికి మెజార్టీ రోల్ త్రిషదే అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కనుక ఈ సినిమా ఈ సమయంలో త్రిషకు చాలా కీలకం అంటున్నారు. అందుకే ఆమె కూడా సినిమా విడుదల కోసం వెయిట్ చేస్తుందట.

# 'జెర్సీ' తమిళ్ రీమేక్‌లో త్రిష



నేచురల్ స్టార్ నాని – శ్రద్ధా శ్రీనాథ్ హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "జెర్సీ". క్రికెటర్ నేపథ్యంలో సాగే ఎమోషనల్ కథతో తెరకెక్కిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సితారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించారు. గతేడాది సమ్మర్ లో విడుదలైన 'జెర్సీ' మంచి విజయాన్ని అందుకుంది. నాని – శ్రద్ధా శ్రీనాథ్ తమ నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. 'జెర్సీ' చిత్రం టొరంటో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్ కి సెలెక్ట్ అయిన సంగతి తెలిసిందే. అయితే కంటెంట్ బాగుంటే ఏ ఇండస్ట్రీలోనైనా మంచి ఆదరణ లభిస్తుందని భావించి ఈ చిత్రాన్ని తమిళ్ హిందీ భాషల్లో రీమేక్ చేయడానికి ముందుకొచ్చారు.కాగా బాలీవుడ్ లో స్టార్ హీరో షాహిద్ కపూర్ తో 'జెర్సీ' చిత్రాన్ని రీమేక్ చేస్తున్నారు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అల్లు అరవింద్ – దిల్ రాజు – సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఇక తమిళ్ 'జెర్సీ' మూవీలో యంగ్ హీరో విష్ణు విశాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. అయితే విష్ణు విశాల్ కు జోడి ఎవరనే దానిపై రకరకాల వార్తలు వచ్చాయి. తెలుగు 'జెర్సీ'లో నటించిన శ్రద్ధా శ్రీనాథ్ ఇందులో కూడా నటించబోతుందని అనుకున్నారు. ఆ తర్వాత అమలా పాల్ మరోసారి విష్ణుతో జత కట్టబోతోందని న్యూస్ వచ్చింది. ఇప్పుడు లేటెస్టుగా స్టార్ హీరోయిన్ త్రిష ఈ రీమేక్ లో నటిస్తోందని కోలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. త్రిష ప్రస్తుతం 'పారపాధమ్ విలయట్టు' 'గర్జనాని' 'పొన్నియన్ సెల్వన్' 'రాంగీ' 'షుగర్' 'రామ్' చిత్రాల్లో నటిస్తోంది. ఈ క్రమంలో తమిళ్ 'జెర్సీ'లో కూడా హీరోయిన్ గా నటించనుందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెలువడే అవకాశం ఉంది.

# అద్దం ముందు శ్రీరెడ్డి టాప్ లెస్ సెల్ఫీ..

టాప్ లెస్‌లో దర్శనం ఇచ్చి షాకిచ్చింది వివాదాస్పద నటి శ్రీరెడ్డి.. విరివిగా అందాలను ఆరబోతూ.. ఆపై దారబోస్తూ తన ఆరు మిలియన్ల మంది ఫాలోవర్స్‌కి నయనానందం కలిగించే శ్రీరెడ్డి ఈసారి ఇంకాస్త డోస్ పెంచింది.తన హాట్ హాట్ అందాలతో 6 మిలియన్ల మంది పాలోవర్స్‌ని రాబట్టిన శ్రీరెడ్డి.. తన ఫాలోవర్స్‌కి ఎంత చూపించినా తక్కువే అన్నట్టుగా అందాల ఆరబోతకు క్రియేటివిటీని జోడిస్తోంది. భారీ అందాలతో తన ఫాలోవర్స్‌కి నయనానందం కలిగించడమే పనిగా పెట్టుకుని హాట్ హాట్ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసే శ్రీరెడ్డి.. ఈసారి ఇంకాస్త డోస్ పెంచింది.ఒంపు సొంపుల వయ్యారాలతో అద్దం ముందు నిలబడి.. ఇంచు ఇంచులు చూపిస్తూ కైపెక్కించే పోజులను షేర్ చేసే శ్రీరెడ్డి.. ఈసారి నగ్న అవతారం ఎత్తింది. బ్రా మొత్తం తీసేసి బ్యాక్ లెస్‌తో షాకిచ్చింది. అద్దంలో ప్రతిబింబిస్తున్న తన దేహపు అందాన్ని సెల్ఫీలో బంధించి ఫేస్ బుక్‌లో తోసేసింది శ్రీరెడ్డి.ఇక మామూలుగా ఓ మోస్తరు హాట్ ఫొటోకే ఆమె ఫేస్ బుక్‌లో ఓ రేంజ్ కామెంట్స్ వస్తాయి. మరీ ఈ రేంజ్‌లో దారబోస్తే ఆమె ఫాలోవర్స్ ఊరుకుంటారా?? కామెంట్స్‌తో రెచ్చిపోతున్నారు. ఆమె అంద చందాలను వర్ణించే వాళ్లు కొందరైతే.. సభ్యసమాజానికి ఏం మెసేజ్ ఇద్దాం అనుకుంటున్నావ్ అంటూ ఓ రేంజ్‌లో విరుచుకుపడేవాళ్లు చాలామందే ఉన్నారు. ప్రస్తుతం శ్రీరెడ్డి వదిలిన ఈ బ్యాక్ లెస్ హాట్ ఫొటోపై దాదాపు 3 వేలు కామెంట్లు రాగా.. 25 వేలకు పైగా లైక్స్ వచ్చాయి.

# తిరుపతి, నెల్లూరు, కర్నూలు, కడప




## ప్రాజెక్టు అధికారికి ఘన సన్మానం



**నెల్లూరు సెప్టెంబర్ 25 వార్తావళి :** భారత దేశవ్యాప్తంగా ఎంపిక కాబడిన బ్రెస్ట్ ఫీడ్ 2020విన్నర్స్ లో ఉదయగిరి అంగన్వాడీ ప్రాజెక్టు కు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిన సందర్భంగా శుక్రవారం ఉదయగిరి సెక్టార్ వన్ అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది స్థానిక షాదీ మంజిల్ లో ప్రాజెక్టు అధికారి ఈస్టర్ రాణి, సూపర్ వైజర్ కృష్ణ వేణి లను శాలువాలు, పూలమాలల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ప్రభుత్వ వైద్యాధికారి డా "సందానిబాషా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో 22ప్రాజెక్టులు ఎంపిక అయితే అందులో ఉదయగిరి ప్రాజెక్టు ఉండటం సామాన్య విషయం కాదని ఉదయగిరి దేశవ్యాప్తంగా మరోసారి తన ఉనికి చాటుకుందని అన్నారు. ఈ విన్నర్ ఎంపిక పట్ల అంగన్వాడీ అధికారులు, సిబ్బంది కృషి ఎంతవుందోఅర్ధం అవుతుందని అన్నారు. ప్రాజెక్టు అధికారి ఈస్టర్ రాణి మాట్లాడుతూ ఉన్నతాధికారుల సహకారం తోపాటు కార్యకర్తలు, సిబ్బంది సహకారం వల్లనే ఈ గుర్తింపు సాధ్యం అయిందని అన్నారు. ఈ కార్యక్రమం లో క్రిస్టియువజన సమాక్య అధ్యక్షులు ఎల్. విజయ్ మోహన్, శీను సూపర్ వైజర్ కృష్ణవేణి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ లీడర్ ఎల్. ప్రమీల, సెక్టార్ వన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాహిన్‌బాగ్ ఆందోళనలను ముందుండి నడిపించిన 82 ఏళ్ల వయసున్న బామ్మ



**ఢిల్లీ:** ఈ ఏడాది టైమ్ మ్యాగజైన్ అత్యంత ప్రభావవంతమైన వ్యక్తుల జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ సహా ఐదుగురు భారతీయులు స్థానం సంపాదించిన సంగతి తెలిసిందే. పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని షాహిన్‌బాగ్ ఆందోళనలను ముందుండి నడిపించిన 82 ఏళ్ల వయసున్న బామ్మ బిల్కిస్ దాదీ టైమ్ జాబితాలో స్థానం పొందారు. ఈ సందర్భంగా ఆమె ప్రధాని నరేంద్ర మోదీని తన కొడుకుగా భావిస్తానని.. ఆయన ఆహ్వానిస్తే సంతోషంగా వెళ్లి కలుస్తానని తెలిపారు. షాహిన్‌బాగ్ దాదీగా పేరు సంపాదించిన బిల్కిస్ గడ్డ కట్టే చలిని సైతం లెక్క చేయకుండా 100 రోజుల పాటు రేయింబవళ్లు పౌరసత్వ చట్ట సవరణకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఒక చేత్తో జపమాల, మరో చేత్తో జాతీయ జెండా పట్టుకొని అణగారిన వర్గాల గళంగా బిల్కిస్ నిలిచారు. మహిళలు, మైనార్టీల అణచివేతకు వ్యతిరేకంగా పోరాట స్ఫూర్తిని రగిలించారు. పొద్దున్నే 8కల్లా ఠంచనుగా నిరసనకు కూర్చొనే ఆమె అర్ధరాత్రయినా కదిలేవారు కాదు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ జయంతి



**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 25 :** హిందుత్వ భావజాలాన్ని విస్తృతస్థాయిలో చాటిచెప్పిన వ్యక్తి పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అని జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. అనకాపల్లి లో పలు ప్రాంతాల్లో దీన్ దయాల్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విజయరామరాజుపేట మాధవ సధన్లో నగర కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. తుమ్మపాలలో భవన కార్మికుల మోర్చా ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కొత్తూరు నర్సింహులపేట లో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నివాళు లర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అతిథిగా పాల్గొన్న సత్యనారాయణ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ కృషి ఎనలేనిది అన్నారు. బి జె ఎస్ లో పనిచేసి హిందూ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి పత్రికను కూడా నడిపారన్నారు. 1916లో జన్మించిన ఆయన బి జె ఎస్ ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందించారన్నారు. కార్యక్రమాల్లో ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, ఎన్ ఎన్ అప్పారావు , మండల అధ్యక్షులు కసిరెడ్డి శ్రీను, పట్టణ కార్యదర్శి కర్రి రామకృష్ణ, కార్మిక మోర్చా అధ్యక్షులు చంటి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొండబాబు మాస్టారు, పట్టణ అధ్యక్షుడు కోలపర్తి శ్రీను, మాజీ ఎంపిటిసి చదరం నాగేశ్వరరావు, రాజాబాబు, కొణతాల అప్పలరాజు, అలమండ శ్రీను, మజ్జి గణేష్, జనసేన నాయకులు తాడి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఏ.బి.బర్దన్ 96వ జయంతి




**యలమంచిలి, వార్తావళి, సెప్టెంబర్ 25 :** బహుముఖ ప్రజ్ఞాశాలి.నిరంతర మార్క్సిస్టు ఆధ్యయనశీలి, శ్రమజీవుల విముక్తికోసం, తనజీవితాన్ని అంకితంచేసినవిప్లవకారుడు సిపిఐ పార్టీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ గారి 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు శుక్రవారం ముందుగా బర్ధన్ గారి చిత్రపటానికి మండలకార్యదర్శిఅడారి. అప్పారావు పూలమాల వేసి నివాళు లర్పించారు వై.ఎన్ భద్రంమాట్లాడుతూ బర్ధన్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రజా సమస్యలపై పార్టీ వేదిక నుండి వామ పక్షాల సమన్వయ కమిటీ తరపున ఆందోళన సాగించారు ప్రభుత్వ రంగ పరిరక్షణ రిటైల్ రంగంలో విదేశీ గుత్తా పెట్టుబడిదారులు జోక్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తునపోరాటాలు నడిపారు యూపీఏ ప్రభుత్వానికి మద్దతు నిస్తూ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్లో తయారుచేయడంలో దాని అమ్ముల ప్రముఖ పాత్ర నిర్వహించారు అలాగే భారత కమ్యూనిస్టు పార్టీ నిఅనేక రాష్ట్రాల్లో విస్తరింపజేసి పార్టీ శాఖలు ఏర్పాటు చేయడం లో కార్మికులు, ఆదివాసీల సమస్యలపై అనేకపోరాటాలు ఉద్యమాలు నిర్వహించి వారిహక్కులను సాధించినఘనత బర్ధన్ కె దక్కుతుందిన్నారు.అనేక సంస్థల్లోట్రేడ్ యూనియన్ లో నిర్మాణానికి కృషి చేశారు శ్రమ జీవుల విముక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన విప్లవకారుడు బర్ధన్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరామదాసు అబ్బులు, కోరుబిల్లి శంకరరావు, నాయుడు మల్లికార్జునరావు, కోన లక్ష్మణ, దొడ్డి.సూర్యారావు, తాకాశి. వెంకటేశ్వరరావు, ఇంజరపు.అంబికేశ్వరరావు సూదికొండ.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


**విలేకరులు కావలెను**

**'వార్తావళి'** తెలుగు దినపత్రికలో పనిచేయుటకు **చిత్తూరు, తిరుపతి, నగరి, మదనపల్లి, శ్రీకాళహస్తి** నియోజకవర్గాల ఇన్‌చార్జులుగా పనిచేయుటకు కమీషన్ పద్ధతిలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

**7032034001, 8500159006**


## బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఏపీ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**రాజమహేంద్రవరం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** తూ.గో.జిల్లా రాజమహేంద్రవరం గోరక్షణ పేట నందు ఉన్న శిరికి. శ్రీనివాస్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నందు బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్య వర్గ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు.బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడుగా వి.వి.కృష్ణారావు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పదిలం.బెన్నబాబు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరికి.శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి ఆకువీటి.వీరవెంకట సత్య శ్రీనివాస్ కుమార్,అదనపు రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా యస్.రామ లక్ష్మణరావు,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వై.సత్యనారాయణ మూర్తి,ఆర్.శ్యామ్ కుమార్,రాష్ట్ర సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ముందూరి. వెంకటరత్నం,నీలాతి.ప్రసాద్,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా బర్రే.నరసింహమూర్తి, బళ్లా.నగేష్, షేక్.ఆషిక్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తూ.గో.జిల్లా అధ్యక్షుడు అద్దంకి.సూర్య, సెక్రటరీ మురళీధర్,లంక.గంగాధర్,ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అసోసియేషన్ నియమ నిబంధనలకు అనుకూలముగా పనిచేస్తామని, అలాగే సంఘ అభివృద్ధికి, సభ్యుల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర కమిటీ సభ్యులకు జిల్లా,రాష్ట్ర స్థాయి సభ్యులు అభినందించారు.

## బిజెపి తెచ్చిన వ్యవసాయ బిల్లులను రద్దు చేయాలి

### అఖిలపక్ష రైతు సంఘాలు నిరసన




**అనకాపల్లి, వార్తావళి, సెప్టెంబర్ 25 :** బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా పార్లమెంటులో ఆమోదింప చేసుకున్నారు వ్యవసాయ బిల్లులను రద్దు చేయాలని అఖిలపక్ష రైతు సంఘాలు ఈరోజు అనకాపల్లిలో నిరసన కార్యక్రమం చేపట్టింది ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా కార్మిక కర్షక ఈ నెల నుండి రైతులు కార్మికులు నిరసన ప్రదర్శన ప్రారంభించి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా నెహ్రూచౌక్ సెంటర్ కి చేరుకున్నారు ఆ జంక్షన్‌లో మానవహారంగా ఏర్పడి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ బాలకృష్ణ మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు దెబ్బతీసి కార్పొరేట్లకు లాభాలు చేకూర్చేందుకు బిజెపి ప్రభుత్వం వ్యవసాయ సంస్కరణలు చేపట్టిందని పెట్టారు ఎప్పటికీ రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు బలైపోతున్నారు ప్రభుత్వ రుణ సౌకర్యం లేక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు ఆశ్రయించి అప్పులపాలు అయిపోయారు సంక్షోభాల్లేని వ్యవసాయాన్ని రక్షించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం చేసి కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కార్యాన్ ఆ పార్టీల దివాలా కోరుతనానికి నిదర్శనమన్నారు.

## అసైన్మెంట్ లబ్ధిదారులకు భూములు చూపకపోతే పోరాటం తప్పదు

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి శివ కుమార్ హెచ్చరిక




**బ్రహ్మంగారిమఠం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** మండలంలో 2006 ,2007 సంవత్సరాలలో భూ పంపిణీలో భాగంగ భూములు పొందిన అసైన్మెంట్ లబ్ధిదారులకు సర్వే చేసి భూములు చుపకపోతే భూ పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శివ కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్ లో సిపిఎం మండల కార్యదర్శి గురివిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగ పట్టాలు పొందిన పేదలు భూముల కోసం కాళ్లరిగేలా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఇప్పటికీ పదుల సంఖ్యలో తాసిల్దార్లు,కలెక్టర్లు ,ఆర్డీవోలు మారిన పేదలకు మాత్రం భూములు దక్కడం లేదని వారు ఆరోపించారు, ప్రభుత్వాలు మారినా ప్రతిసారి ఆ పార్టీ నాయకులు పేదలకు దక్కాల్సిన భూములు ఆక్రమించు కుంటున్నరని పేదలకు భూములు మిగల్చకుండా చేస్తున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఈ మధ్యకాలంలో మండలంలో ఎక్కడ చూసినా వేల ఎకరాలు ఆక్రమణకు గురవుతున్నాయని వాటిని చూసి చూడనట్లు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని పేదలు ఎవరైనా ఒక ఎకరా భూమిని స్వాధీనం చేసుకుంటే కేసులు పెట్టే అధికారులకు వందల ఎకరాల ఆక్రమించుకున్న భూ కబ్జాదారులువారికి కనిపించడం లేదని వారు విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు సునీల్ కుమార్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు డిఈ, ఈఈ పోస్టుల మంజూరుకు హామీ



**కడప, వార్తావళి, సెప్టెంబర్ 25 :** రాయచోటి మున్సిపాలిటీ నందు ఇంజనీరింగ్ విభాగపు అదనపు డిఈ, ఈఈల పోస్టుల నియామకానికి మున్సిపల్, పట్టణాభివృద్ధి మంత్రి బొత్సా సత్యనారాయణ హామీ ఇచ్చారు. శుక్రవారం విజయవాడలోని మంత్రి క్యాంపు కార్యాలయం నందు మంత్రి వర్యులుతో చీఫ్ విప్ శ్రీకాంత్ రెడ్డి భేటీ అయి రాయచోటి మున్సిపల్ అభివృద్ధి, వార్డ్ సచివాలయ అధికారులు, వాలంటీర్ల పనితీరుపై చర్చించారు. మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభా నేపథ్యంలో, అభువృద్ధి పనుల పర్యవేక్షణలో ఇంజనీరింగ్ అధికారిగా ఒకే డి ఈ ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా అదనపు డి ఈ, అదనపు ఈ ఈ లను పోస్టులను మంజూరు చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరడంతో మంత్రి సానుకూలంగా స్పందించారు. పట్టణంలో భూగర్భ డ్రైనేజ్ నిర్మాణ పనులు టెండర్ అయిన వెంటనే పనులు త్వరగా పూర్తి చేసేందుకు మంచి అధికారులను నియమిస్తామని మంత్రి చీఫ్ విప్ కు హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ సచివాలయ అధికారులు, సిబ్బంది పనితీరుపైన మంత్రి ఆరా తీశారు. మా మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయ అధికారులు, వాలంటీర్ల పనితీరు బాగుందని మంత్రికి శ్రీకాంత్ రెడ్డి వివరించారు. పట్టణ అభివృద్ధిపై చర్చించారు.

## అవినీతికి ఆస్కారం లేకుండా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ



**నర్సీపట్నం, వార్తావళి, సెప్టెంబర్ 25 :** ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు పంపిణీకి సంబంధించి ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా అర్హులను గుర్తించేందుకు సర్వే చేపట్టాలని సబ్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నర్సీపట్నం ,నాతవరం, కోటవురట్ల మండల తాసిల్దార్‌లు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌లు, జిపిఎస్ సర్వేయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీన గిరిజనులకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాల పంపిణీ చేపట్టనున్న నేపథ్యంలో గ్రామ వీఆర్వో, అటవీ శాఖ రేంజ్ అధికారులు, ఐ టీ డీ ఏ జీ పీ ఎస్ సర్వేయర్లతో కూడిన బృందం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల కొరకు గిరిజన కుటుంబాలు పెట్టుకొన్న దరఖాస్తు లను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అనంతరం సంబంధిత లిస్టలను తాసిల్దార్లకు అందజేయాల్సి ఉంటుందన్నారు. తహశీల్దార్లు కూడా లిస్టులను పరిశీలించి సర్టిఫై చేయాలన్నారు. చట్ట విరుద్ధంగా గిర్జిజనేతరులకు ఇవ్వరాదన్నారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినట్లు తన దృష్టి కి వస్తే సంబంధిత తాసిల్దార్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం , కోటవురట్ల, నాతవరం తాసిల్దార్ లు జయ, రామారావు ,జానకి ,డివిజనల్ ఫారెస్ట్ అధికారి, మూడు మండలాల వీఆర్వోలు, ఐటీడీఏ జీ పీ ఎస్ సర్వేయర్లు, ఫారెస్ట్ రేంజ్ బీట్ అధికార్లు తదితరులు హాజరయ్యారు.



కాశీ క్షేత్రంలో నీ శ్రీ రామ తారక ఆంధ్ర ఆశ్రమం గత మార్చ్ నుంచి కరోనా మహమారి కారణంగా కాశీలో చాలా మంది యాత్రికులు ఇరుక్కు పోవటం వలన మన ఆశ్రమం తరపున అందరికీ ఉచిత వసతి భోజనం ఏర్పాటు చేసి వారిని వారి వారి ఇంటికి బసులు ద్వారా పంపించే ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం యాత్రికులకు సేవ చేయలేక పోయాము ప్రస్తుతం గవర్నమెంట్ సుచలన ప్రకారం కాశీలో అన్ని దేవాలయాలు తెరిచారు మళ్లీ మన ఆశ్రమం కూడా యాత్రికుల సేవలో ముందుకు వచ్చింది . మన ఆశ్రమం తరపున కాశీకి వచ్చే యాత్రికులకు ఆశ్రమం తగు జాగ్రత్తలు తీసుకుంది .మైన్ గేట్ దగ్గర సేనిటైజేషన్ కెనాల్.రోజుకి రెండు సార్లు కెమికల్ ద్వారా స్ప్రే చేయుట.రోజుకి రెండు సార్లు సాంబ్రాణి పొగ వేయుట.మాస్క్ ధరించి ఆశ్రమం లో నికీ ప్రవేశం .భోజనం దగ్గర రెండు గజాల దూరం పాటించుట.రూమ్ ఖాళీ అయిన తరువాత రూముని సేనిటైజ్ చేయుట తగు జాగ్రత్తలు ఆశ్రమం తరపున తీసుకుం టున్నాం. యాత్రికులు కాశీకి వచ్చేటపుడు మీరు తగు జాగ్రత్తలు తీసుకుని రావలసిందిగా అశ్రమం తరపున కోరుతున్నాము








వి వి సుందర శాస్త్రీ
మేనేజింగ్ ట్రస్టీ
శ్రీ రామ తారక ఆంధ్ర ఆశ్రమం వారణాసి

## బీహార్ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**ఢిల్లీ:** బీహార్ శాసనసభ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్‌ను వెలువరించింది. కరోనా నిబంధనలు పాటిస్తూ ఎన్నికలను నిర్వహించనున్నారు. మూడు దశల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్టు ఈసీ తెలిపింది. తొలి దశ పోలింగ్ అక్టోబరు 28న, రెండో దశ నవంబరు 3న, చివరి దశ నవంబరు 7న జరగనుంది. ఫలితాలను నవంబరు 10న వెల్లడిస్తామని పేర్కొంది. మొత్తం 243 స్థానాలకు గానూ మొదటి విడతలో 71 నియోజకవర్గాలు, రెండో దశలో 94, మూడో దశలో 78 స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తారు.కోవిడ్-19 వ్యాప్తి నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద శానిటైజర్లు అందుబాటులో ఉంచనున్నట్టు ఈసీ తెలిపింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పీపీఈ కిట్లు, మాస్కులు, గ్లౌజులు అందజేయనున్నట్టు పేర్కొంది. ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,000 మంది ఓటర్లకు మాత్రమే అనుమతిస్తామని, తప్పనిసరిగా భౌతికదూరం నిబంధన అమలుచేస్తామని స్పష్టం చేసింది. మొత్తం 7.29 కోట్ల మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల ప్రచారంలోనూ విధిగా భౌతికదూరం పాటించాలని సూచించింది. షెడ్యూల్ వెలువడటంతో ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినట్టు స్పష్టం చేసింది.పోలింగ్ సమయాన్ని అదనంగా ఓ గంటపాటు పెంచినట్టు తెలిపింది. ఉదయం 7.00 గంటల నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొంది. కోవిడ్-19 పాజిటివ్‌గా నిర్ధారణ అయి ఐసోలేషన్‌లో ఉన్న వ్యక్తులకు చివరి గంటలో ఓటింగ్‌కు అవకాశం కల్పించినట్టు తెలియజేసింది. పోస్టల్ బ్యాలెట్ స్థానంలో ఓటువేసే వెసులుబాటు కల్పించినట్టు సీఈసీ పేర్కొంది. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేయడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

Printed, Published and Owned by B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh.
Editor B.V.Subrahmanyam, RK Printers, 49-23-27-1 Lalitha Nagar, Flot No: 101, Sai Tirumala Enclave, Visakhapatnam - 530016 Andhra Pradesh. Email : bulusu009@gmail.com, Cell : 8500159006